
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

బాపట్ల జిల్లా వార్తలు

5

బుధవారం 4 జూన్ 2025





ఉష్ణోగ్రత (అంచనా)

4-6-2025	గరిష్టం	కనిష్టం
గుంటూరు	39	28
తెనాలి	39	28
నరసరావుపేట	39	28
బాపట్ల	39	29
రెంటచింతల	40	29
చీరాల	39	29



రేపు వనమహోత్సవం

- అనంతవరానికి రానున్న చంద్రబాబు, పవన్‌కల్యాణ్
- పార్కులో రెండు వేల మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, కలెక్టర్ భార్గవతేజ

తుళ్లూరు (అనంతవరం), జూన్ 3 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజధాని అమరావతి పరిధిలోని అనంతవరంలో గురువారం నిర్వహించే వనమహోత్సవానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో 20 ఎకరాల్లో ఏర్పాటు చేసిన పార్కులో రెండు వేల మొక్కలు నాటనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. దీంతో అనంతవరం ఎన్-15, ఈ-6 రోడ్డు జంక్షన్‌లోని పార్కులో ఏడీసీ, సీఆర్డీఏ, అటవీశాఖ అధికారులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. వెంకటపాలెం సెంట్రల్ పార్కు, పేరేచర్ల నర్సరీల నుంచి అనంతవరానికి మొక్కలను తెప్పిస్తున్నారు. ఆయా ఏర్పాట్లను మంగళవారం తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, ఇన్‌చార్జ్ కలెక్టర్ భార్గవతేజ పరిశీలించారు.



మొక్కలు నాటే ప్రాంతంలో పనులు చేస్తున్న యంత్రాలు

జీడీసీసీబీకి త్వరలో సభాసంఘం

- రికార్డులు అందుబాటులో ఉంచాలని ఆదేశం
- విచారణకు రానుండటంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు

గుంటూరు సిటీ, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (జీడీసీసీబీ) అక్రమాలపై విచారణకు సభా సంఘం త్వరలో రానున్నది. రికార్డులు అందుబాటులో ఉంచాలని బ్యాంకు అధికారులకు సమాచారం కూడా అందింది. వారం, పది రోజులలోపే సభా సంఘం వచ్చే అవకాశం ఉందని ఉన్నతస్థాయి అధికారులు కూడా ధ్రువీకరించారు. వైసీపీ హయాంలో ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా జీడీసీసీబీలో బోలెడు అక్రమాలు జరిగాయి. 42 జీడీసీసీ బ్యాంకు శాఖలు, 167 సహకార సంఘాల్లో సుమారు రూ.420 కోట్లు గల్లంతైనట్లు ఆరోపణలు ఉన్నాయి. 17 సహకార సంఘాల్లో జరిగిన అవినీతిపై పోలీసులు కేసులు కూడా నమోదు చేశారు. వీటిపై విచారణ చేపట్టాలని సహకార అధికారులు ఉన్నత అధికారులకు లేఖలు రాసినా ప్రయోజనం లేకుండా పోయింది. జీడీసీసీ అక్రమాలపై సభా సంఘం వేయాలని గత అసెంబ్లీ సమావేశాల్లో పొన్నూరు, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర, బూర్ల రామాంజనేయులు డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం సభా సంఘం వేస్తున్నట్లు మార్చి 20న ప్రకటించింది. ఈ సభా సంఘం ప్రస్తుతం విచారణకు రానుండటంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.



క్రిమినల్ కేసులకు ఉపక్రమించిన సహకార శాఖ

ఇదిలా ఉంటే సహకార శాఖ కూడా జీడీసీసీ అక్రమార్కులపై చర్యలకు ఉపక్రమించింది. 17 సహకార సంఘాల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయటం కలకలం రేపుతుంది. అప్పట్లో వైసీపీ నేతల అడుగులకు మడుగులు ఒత్తిన కొందరు ఇప్పుడు ఏమి తెలియదు అన్నట్లుగా ఉద్యమాలు చేస్తుండటం చర్చకు దారితీస్తుంది.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

ముఖ్యమంత్రి హామీలను పూర్తిచేయాలి

- కొత్తగొల్లపాలెం అభివృద్ధి పనులపై సమీక్షలో కలెక్టర్

బాపట్ల, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏప్రిల్ 1న చినగంజాం మండలం కొత్తగొల్లపాలెం పర్యటనలో ఇచ్చిన హామీలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రిని గ్రామస్థులు కోరిన సదుపాయాలు, వాటి పురోగతిపై కలెక్టరేట్‌లో మంగళవారం కలెక్టర్ సమీక్షించారు. కొత్తగొల్లపాలెంలో అభివృద్ధి పనులను చిత్తశుద్ధితో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. 43 మందికి గృహ, 13 మందికి ఇళ్ల స్థలాలకు సంబంధించి పొజిషన్‌తో పాటు కుల, ఆదాయ ధ్రువీకరణపత్రాలు అందజేసినట్లు తహసీల్దార్ ప్రభాకర్ తెలిపారు. 17 మరుగుదొడ్లకి ప్రతిపాదనలు రాగా రెండు పూర్తి చేసినట్లు తెలిపారు. 304 కుళాయి కనెక్షన్ల పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామానికి మంజూరైన 131 నీటిగుంటల పనులు జరుగుతున్నాయని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు తెలిపారు. 4.48 కిలోమీటర్ల అంతర్గత సిమెంట్‌రోడ్లు, బీటీ రోడ్ల పనులను త్వరలో ప్రారంభిస్తామని పంచాయతీరాజ్ ఎస్ఈ కలెక్టర్‌కు వివరించారు. పర్చూరు నియోజకవర్గంలో ఆరు విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు ట్రాన్స్‌కో ఈఈ తెలిపారు. సమావేశంలో ముఖ్య ప్రణాళికాధికారి శ్రీనివాసరావు, గృహనిర్మాణసంస్థ పీడీ వెంకటేశ్వరరావు, డ్వామా పీడీ విజయలక్ష్మి, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ, విద్యుత్‌శాఖ ఏఈ మల్లికార్జునరావు, జిల్లా పౌరసరఫరాలశాఖాధికారి ఈబీ విలియమ్స్, సాంఘిక సంక్షేమశాఖాధికారి జె.రాజాదెబోరా, సమగ్రశిక్షాభియాన్ ఏపీడీ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రేడర్ల ఉచ్చులో బర్లీ రైతు!



ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు..



తీసికట్టు ధరలకు పర్చూరులో పొగాకు కొనుగోలు చేస్తున్న కంపెనీలు

- తక్కువ ధరలకు రైతుల నుంచి కొనుగోలు
- బర్లీ పొగాకు కొనుగోళ్లపై కంపెనీలది అదే వైఖరి
- అయినకాడికి అమ్ముకుంటున్న కర్షకులు
- ప్రభుత్వ విభాగాల పర్యవేక్షణ కరువు
- రెండో వారంలో రంగంలోకి మార్క్‌ఫెడ్

(బాపట్ల, పర్చూరు- ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం క్షేత్రస్థాయిలో జరుగుతున్న పొగాకు కొనుగోళ్లు వ్యవసాయశాఖ మంత్రి ఆదేశాలను ప్రతిబింబించకపోగా ట్రేడర్స్ ఉచ్చులో చిక్కుకుని బర్లీ రైతు విలవిల్లాడిపోతున్నాడు. ఈ పదిరోజుల వ్యవధిలోనే దాదాపు 60 వేల క్వింటాలు బర్లీ పొగాకు ట్రేడర్స్ కొనుగోలు చేసినట్లు క్షేత్రస్థాయి గణాంకాలు ధ్రువీకరిస్తున్నాయి. రూ.3 వేలు మొదలుకుని గరిష్ఠంగా రూ.8 వేలు ధర చెల్లించే ఈ కొనుగోళ్లు జరిగినట్లు రైతులు చెబుతున్నారు. వ్యవసాయశాఖ మంత్రి దాదాపు 20 కంపెనీలతో సమావేశం నిర్వహిస్తే 15 కంపెనీలు ఇప్పటికీ ఫీల్డ్ లెవెల్లో ఒక్క క్వింటా కొన్న దాఖలాలు లేవు. జీపీఐ, ఐటీసీ, కార్డెల్ టుబాకోస్ వంటివి మాత్రం అరకొరగా కొనుగోళ్లు జరుపుతున్నా ప్రభుత్వం నిర్దేశించిన ధరలను మాత్రం (మిగతా 8వ పేజీలో)

'గ్రేడ్ల పేరిట బర్లీ పొగాకు రైతులను ఇబ్బంది పెట్టవద్దు. రెండే రకాలు.. లోగ్రేడ్ పొగాకు రూ.5 వేలు నుంచి రూ.6 వేలు ఇవ్వాలి. మీడియం, హై క్వాలిటీ రకానికి రూ.12 వేలు ధర ఇవ్వాలి. ఈ ఆదేశాల ను పొగాకు కంపెనీలు తప్పనిసరిగా పాటించాల్సిందే. అరకొరగా కొనుగోలు చేసి చేతులు దులుపుకుంటామంటే కుదరదు. చివరి ఆకు వరకు కంపెనీలు కొనుగోలు చేయాల్సిందే.' వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సరిగ్గా పదిరోజుల కిత్రం మార్టూరులో పొగాకు కంపెనీలతో జరిపిన సమావేశంలో జారీ చేసిన ఆదేశాలివి. కానీ, ఇప్పటి వరకు 60 వేల క్వింటాల బర్లీ పొగాకు ట్రేడర్స్ కొనుగోలు చేసినట్లు క్షేత్రస్థాయి గణాం కాలు ధ్రువీకరిస్తున్నాయి. అది కూడా రూ.3 వేలు మొదలుకుని గరిష్ఠంగా రూ.8 వేలు ధర చెల్లించే ఈ కొను గోళ్లు జరిగినట్లు రైతులు చెబుతున్నారు.



గేట్లు పెట్టడంతో నిండుగా ఉన్న గుండ్లకమ్మ రిజర్వాయర్

గేట్లు పూర్తిచేసి.. నీటిని నిల్వచేసి

- గొట్టిపాటి చొరవతో గుండ్లకమ్మకు గేట్లు
- హర్షం వ్యక్తం చేస్తున్న ఆయకట్టు రైతులు

మేదరమెట్ల, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): వైసీపీ పట్టించుకోకుండా పక్కన పడేసిన గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రస్తుతం జలసందడి చేస్తోంది. కనీస మరమ్మతులపై కూడా వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించగా కూటమి ప్రభుత్వంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని నూతనంగా 15 గేట్ల నిర్మాణం చేపట్టారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న మంత్రి రవికుమార్‌కు రైతులు, తాగునీటి అందుకునే ఒంగోలువాసులు, 100 గ్రామాలకు పైగా ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో తాగు, సాగు నీటికి ప్రధాన వనరైన గుండ్లకమ్మ రిజర్వాయర్ గత వైసీపీ పాలకుల నిర్లక్ష్యంతో నీరులేక ఎండిపోయింది. 2022 ఆగస్టులో 3వ నంబరు గేటు, 2023 డిసెంబరులో 2వ నంబరు గేటు కొట్టుకుపోయింది. దీంతో రిజర్వాయర్‌లోని నీటితోపాటు రూ.కోట్ల మత్స్య సంపద సముద్రంపాలైంది. గేట్లకు సరైన మరమ్మతులు చేయకపోవడం వల్లే గేట్లు కొట్టుకుపోయినట్లు నిపుణులు తేల్చగా మరమ్మతులకు టెండర్ పిలిచి నిధులు మంజూరు చేయలేదు. దీంతో ఆయకట్టు రైతులు రెండేళ్లు పంటలు నష్టపోయారు. అయినా గత ప్రభుత్వం నీటిని ఆపేందుకు కనీస చర్యలు కూడా తీసుకోలేదు. రిజర్వాయర్‌లోని ఇసుకను దోచుకోవడానికే గేట్ల నిర్మాణం చేపట్టలేదని అప్పట్లో ఆయకట్టు రైతులు ఆరోపించారు. తమ్మవరం, అనమనమూరు, మణికేశ్వరం తదితర గ్రామాల పరిధిలో రిజర్వాయర్‌లోని ఇసుకను డ్రెజ్జర్లతో తోడుకువెళ్లడంతో ఈ ఆరోపణలకు బలం చేకూరింది. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి గొట్టిపాటి రవికుమార్ రిజర్వాయర్‌పై ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారు. రిజర్వాయర్‌లోని 15 గేట్ల నిర్మాణానికి రూ.9.17 కోట్లు అంచనాలతో టెండర్లు పిలవగా రూ.6.56 కోట్లతో పనులు చేయడానికి కాంట్రాక్టరు ముందుకు వచ్చారు. ఈ క్రమంలో వారం, వారం పనుల పురోగతిని తెలుసుకుని పనులు ఆగకుండా ఎప్పటికప్పుడు బిల్లులు నిధులు మంజూరు చేయించి గేట్లు త్వరగా పూర్తి కావడానికి మంత్రి గొట్టిపాటి కృషి చేశారు. గేట్లను అమర్చడంతో రిజర్వాయర్‌లో 3.8 టీఎంసీల నీటిని నిల్వచేశారు. ఆయకట్టులోని రైతులకు సాగునీటిని డిసెంబరు నుంచే విడుదల చేశారు. ప్రస్తుతం జూన్ మాసం చివరిలోనూ గుండ్లకమ్మలో పుష్కలంగా నీరు ఉంది. దీంతో అద్దంకి, సంతనూతలపాడు నియోజకవర్గాల్లోని తాగునీటి చెరువులకు ఇబ్బంది లేకుండా పోయింది.

రూ.100 కోట్ల భూమి అన్యాక్రాంతం

- ప్రభుత్వ భూముల ఆక్రమణపై ప్రభుత్వం దృష్టి
- స్వాధీనం చేసుకోవాలని ఆర్డీవోకు మంత్రి గొట్టిపాటి సూచన



చీరాల ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడుతో సమీక్షిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): అద్దంకి పట్టణంలో సుమారు రూ.100 కోట్ల విలువైన ప్రభుత్వ భూములు పరాధీనమయ్యాయి. రెండు దశాబ్దాల కు పూర్వం సింగరకొండ రోడ్డులోని 15 ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయి. నామ్ రోడ్డు ఏర్పాటు తర్వాత వీటి విలువ భారీగా పెరిగింది. ఈ భూముల్లో భారీ నిర్మాణాలు జరిగాయి. ఈ క్రమంలో భవిష్యత్తులో ప్రభుత్వ అవసరాలకు స్థలాలు అందుబాటులో లేని విషయాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ గుర్తించారు. ప్రభుత్వ స్థలాలపై మంగళవారం చీరాల ఆర్డీవో చంద్ర శేఖర్‌నాయుడుతో మంత్రి సమీక్షించారు. అద్దంకి పట్టణంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఈ నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో అవసరమైన చర్యలు చేపట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.



8

ఆవకాయకు కేరాఫ్

పెద్దపులివర్రు

- నాణ్యత, రుచిలో తగ్గేదే లేదు
- తెలుగు రాష్ట్రాలతో పాటు విదేశాలకు ఎగుమతి



చంటి పాపతో వచ్చిన మహిళ

ఆధార్ నవీకరణకు అగచాట్లు!

- ప్రైవేట్ కేంద్రాలపై కొరవడిన పర్యవేక్షణ
- ఇష్టారాజ్యంగా డబ్బు వసూలు
- చిన్నపిల్లలతో తల్లిదండ్రుల పడిగాపులు
- చేతులెత్తేసిన ప్రభుత్వ యంత్రాంగం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి) ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుకోవాలంటే ఆధార్ తప్పనిసరి. ఆధార్ నవీకరణకు ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. ప్రైవేట్ ఆధార్ కేంద్రాల వద్ద బాలింతలు చంటి పిల్లలతో పడిగాపులు కాస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆధార్ నవీకరించాల్సి ఉండగా యంత్రాంగం చేతులెత్తేసింది. గతంలో పోస్టాఫీసుల్లో ఆధార్ నవీకరణ కేంద్రాలు ఉండేవి. వీటిని కూడా (మిగతా 8వ పేజీలో)



నరసరావుపేటలోని ప్రైవేట్ ఆధార్ కేంద్రంలో చిన్నారులతో తల్లిదండ్రుల పడిగాపులు

కృష్ణానదిపై బ్రిడ్జి!

- ఎన్టీఆర్ జిల్లా ముక్త్యాల- పల్నాడు జిల్లా మాదిపాడు మధ్య నిర్మాణం
- రూ.60.54 కోట్ల వ్యయంతో నెల రోజుల కిందట పనులు ప్రారంభం
- 13 పిల్లర్లతో 14.8 మీటర్ల వెడల్పుతో నిర్మాణం కానున్న బ్రిడ్జి

8

వీసీకి రిజిస్ట్రార్

క్లీన్‌చిట్

- వీసీపై ఆరోపణలు.. రిజిస్ట్రార్ విచారణ
- ఎన్జీ రంగా వర్సిటీలో వెలుగు చూస్తోన్న విచిత్రాలు

8

అత్యాచారం, హత్య కేసులో ముగ్గురు నిందితులకు జీవితఖైదు

6

రూ.1.82 కోట్లు దుర్వినియోగం

- తేల్చిన పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్
- భట్టిప్రోలులో నలుగురు కార్యదర్శులపై వేటు

బాపట్ల, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): భట్టిప్రోలు గ్రామ పంచాయతీ పరిధిలో 2020 నుంచి 2024 మధ్య రూ.1.82 కోట్లు దుర్వినియోగం జరిగినట్లు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ విచారణలో తేలింది. నలుగురు కార్యదర్శులపై సస్పెషన్ వేటు వేస్తూ మంగళవారం పంచాయతీరాజ్ విభాగం ఆదేశాలు జారీ చేసింది. వెంకటేశ్వర్లు, ఎస్ రాజశేఖర్‌రెడ్డి, కే శ్రీనివాసరావు, సతీష్‌బాబులను సస్పెండ్ చేయగా ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లపై చర్యలకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. గత ప్రభుత్వంలో పంచాయతీ పరిధిలో వైసీపీ నేతల అండతో నిధులు దుర్వినియోగంపై వచ్చిన ఫిర్యాదులతో గుంటూరు జడ్పీ సీఈవోను విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. విచారణలో నిధులు దుర్వినియోగం వాస్తవమేనని జడ్పీ సీఈవో తేల్చారు.

దివ్యాంగుల ఇళ్ల వద్దకే రేషన్

- రేషన్‌షాపులను సందర్శించిన ఆర్డీవో గ్లోరియా

బాపట్ల, పిట్టలవానిపాలెం, కర్లపాలెం, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగ లబ్ధిదారులకు వారిళ్ల వద్దకు వెళ్లి రేషన్ సరుకులు అందజేస్తామని ఆర్డీవో గ్లోరియా తెలిపారు. బాపట్లలోని బేతనీకాలనీలో, పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెంలో మంగళవారం రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన అనంతరం ఆర్డీవో దివ్యాంగ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నిత్యావసర వస్తువులు అందజేశారు. కర్లపాలెంలోని పాలకేంద్రం వద్ద ఉన్న రేషన్ దుకాణంలోనూ ఆర్డీవో తనిఖీ చేశారు. ఈ కార్యక్రమాల్లో బాపట్ల తహసీల్దార్ షేక్.సలీమా, సివిల్ సప్లై డీటీ ఫణికుమార్, పిట్టలవానిపాలెం తహసీల్దార్ డి.వెంకటేశ్వరరావు, ఆర్ఐ కె.శ్రీనివాసరావు, కర్లపాలెం తహసీల్దార్ సుందరమ్మ, ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



బేతనీకాలనీలో దివ్యాంగుల ఇంటికి వెళ్ళి నిత్యావసర వస్తువులు అందజేస్తున్న ఆర్డీవో పి.గ్లోరియా, తహసీల్దార్ షేక్.సలీమా తదితరులు

రౌడీమూకలకు పరామర్శపై జగన్ సిగ్గుపడాలి



● మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): గంజాయి అమ్మే రౌడీ మూకలను పరామర్శించేందుకు తెనాలి వెళ్లిన జగన్ సిగ్గుపడాలని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. 9 కేసులు ఎదుర్కొంటున్న జాన్ విక్టర్ అమాయకుడైన అడ్వకేట్ అంటూ చెప్పడం జగన్‌కే చెల్లిందన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ రౌడీమూలకతో దాడులు చేయించడమే రాజకీయంగా నడిపిన వ్యక్తి జగన్ అన్నారు. గత ఎన్నికల్లో జగన్ రౌడీ రాజకీయానికి ప్రజలు చెంప చెల్లుమనిపించినా క్రిమినల్ బుద్ధి ఇంకా మారలేదన్నారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యంకు టుంబాన్ని పరామర్శించని జగన్ గంజాయి ముఠా వద్దకు మాత్రం పరిగెత్తుకుని వెళ్లాడని దుయ్యబట్టారు. జగన్‌కు తెలిసిందల్లా అరాచకం, బెదిరింపులు, అవినీతి, విధ్వంసం మాత్రమేనన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటుంటే వారిపైన కూడా విషప్రచారం చేయడం జగన్‌కే చెల్లిందన్నారు.

అవినీతి, వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్ రెడ్డి



● ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, జూన్ 3, (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రాజకీయాల్లోనే మోసం, అవినీతి, వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచిన ఘనుడు జగన్‌రెడ్డి అని ప్రభుత్వ చీఫ్ విప్ జి.వి ఆంజనేయులు ధ్వజమెత్తారు. జూన్ -4న వెన్నుపోటు దినంగా నిర్వహించాలని వైసీపీ అధ్యక్షుడు జగన్ ఇచ్చిన పిలుపుపై మంగళవారం ఒక ప్రకటణలో ఆయన తీవ్రంగా స్పందించారు. జగన్‌మోహనరెడ్డి నైజం గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రజలు గతేడాది జూన్-4న ఎన్నికల ఫలితాల్లో తగిన గుణపాఠం నేర్పారని పేర్కొన్నారు. కూటమికి అఖండ మెజార్టీతో ఆశీస్సులు అందించారన్నారు. ఇప్పుడు మద్యం కుంభకోణం బట్టబయలై అరెస్టు భయంతో కొత్త డ్రామాలు మొదలు పెట్టిన అతడు ఉల్టా చోర్ కొత్వాల్‌కు డాంటే అన్నట్లు ప్రజలు, కూటమి ప్రభుత్వంపైకే బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాడని జి.వి మండిపడ్డారు. ఒక్క చాన్స్ అన్న మాట నమ్మి ప్రజలు అధికారం ఇస్తే 85 శాతం హామీలను ఎగనామం పెట్టిన అసలైన వెన్నుపోటుదారు జగన్ అన్నారు. సొంత బాబాయిని హత్య చేసిన నిందితులను కాపాడడం, ఆస్తి కోసం తల్లినీ చెల్లిని గెంటేయడం, వైఎస్సార్ సీపీనీ శివకుమార్ నుంచి లాక్కోవడం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు రూ. లక్షల కోట్లలో కొల్ల కొట్టడం ఇవేనా జగన్ రెడ్డి అర్హతలని చురకలు వేశారు.

వైఎస్సార్ కడప క్రీడా పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు(తూర్పు), జూన్ 3(ఆంధ్రజ్యోతి): వైఎస్సార్ కడప క్రీడా పాఠశాలలో 4, 5 తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఎస్‌డీవో నరసింహారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఈ నెల 19 లోపు ఏపీ స్పోర్ట్స్ స్కూల్ వెబ్ సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. 20 నుంచి 25వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన, జూలై 1 నుంచి 3వ తేదీ వరకు జిల్లా స్థాయి ఎంపికలు జరుగుతాయన్నారు. జూలై 10న రాష్ట్రస్థాయి ఎంపికలు జరుగుతాయని, వివరాలకు 0863-2221957 నంబరుకు సంప్రదించాలన్నారు.

- చిలకలూరిపేటలోని సాయికార్తీక్ సిటీ సెంటర్‌ను ఆక్రమించారు
- అక్రమ కేసులు పెడతాం, చంపేస్తామంటూ బెదిరిస్తున్నారు
- సీఎం చంద్రబాబునాయుడు మాకు న్యాయం చేయండి
- అక్కడికి వచ్చే పరిస్థితి లేక..హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్..
- ఎన్నారై, టీడీపీ కార్యకర్త రావి మురళీమోహన్

మా ఆస్తులను టీడీపీ ఎమ్మెల్యే అనుచరులే

కబ్జా చేశారు

హైదరాబాద్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): 'పాతికేళ్ల క్రితం అమెరికా వెళ్లా. పైసాపైసా కూడబెట్టి రూ.60 కోట్ల వ్యయంతో సిటీ సెంటర్ పేరుతో రెండు థియేటర్లు, రెండు ఫంక్షన్ హాళ్లు, రెండు అంతస్తుల వాణిజ్య సముదాయాలు నిర్మించా. 30 ఏళ్లుగా తెలుగు దేశం పార్టీ కార్యకర్తగా ఉన్నా. ఎన్ఆర్ఐగా గత ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేశా. ఇప్పుడు నా సిటీ సెంటర్‌పై సొంత పార్టీకే చెందిన ఎమ్మెల్యే అనుచరుల కన్ను పడింది. సిటీ సెంటర్‌తో పాటు పక్కనే ఉన్న సముదాయాన్ని కబ్జా చేశారు. న్యాయం కోసం పోలీసులను ఆశ్రయిస్తే పట్టించుకోవడం లేదు. న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను కూడా బేఖాతరు చేస్తున్నారు. అక్కడికి వస్తే తప్పుడు కేసులు పెడతాం, చంపేస్తామని బెదిరిస్తున్నారు. నాకు, నా కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉంది. ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ స్పందించి నాకు న్యాయం చేయాలి. నా ఆస్తులు నాకు అప్పగించి,రక్షణ కల్పించాలి' అని ఓ ఎన్ఆర్ఐ వేడుకున్నారు.

మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో చిలకలూరిపేటకు చెందిన ఎన్ఆర్ఐ రావి మురళీమోహన్, తన తల్లిదండ్రులు రావి సుధాకర్, రావి సామ్రాజ్యంతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. తాను పాతికేళ్ల క్రితం అమెరికా వెళ్లానని, అక్కడ పైసాపైసా కూడబెట్టి చిలకలూరిపేటలో స్థలాన్ని కొనుగోలు చేసి, బ్యాంకు రుణాలతో సుమారు రూ.60 కోట్ల వ్యయంతో 2017లో సాయికార్తీక్ సిటీ సెంటర్ షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించానని తెలిపారు. అందులో రెండు సినిమా థియేటర్లు, రెండు ఫంక్షన్ హాళ్లు, రెండు అంతస్తుల వాణిజ్య సముదాయాలు ఉన్నాయని తెలిపారు. తన కాంప్లెక్స్‌ను గతేడాది ఆగస్టు 5న స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అనుచరులు కబ్జా చేశారని ఆరోపించారు. తన తండ్రి కందిమళ్ల అంజిబాబు అనే వ్యక్తి నుంచి రూ.97 లక్షలు అప్పు తీసుకున్నారని, ఇందుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు ఆక్రమణదారులు అందించలేదన్నారు. తనకు అప్పుతో సంబంధం లేదని చెప్పారు. అప్పు తీసుకున్న మాట నిజమైతే దానిని చెల్లించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఆర్థిక లావాదేవీల్లో ఏమైనా తేడా ఉంటే కూర్చుని మాట్లాడుకుంటే సరిపోతుందన్నారు. కానీ, తన కాంప్లెక్స్‌ను ఆక్రమించిన వ్యక్తులు లోపలికి ఎవరినీ అనుమతించడం లేదని, కాంప్లెక్స్ ముందు టెంట్ వేసుకుని కొంతమంది నిత్యం కూర్చుంటున్నారని తెలిపారు. కాంప్లెక్స్‌లో అద్దెకు ఉంటున్న వారిని భయభ్రాంతులకు గురిచేసి బయటికి వెళ్లగొట్టారని చెప్పారు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదని, హైకోర్టును ఆశ్రయించగా అప్పుడు కేసు నమోదు చేశారని తెలిపారు. అయినా కూడా పోలీసులు ఆక్రమణదారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. గతేడాది ఆగస్టు 23న కాంప్లెక్స్‌లో సీసీ కెమెరాలను కూడా పగులగొట్టారని చెప్పారు. తాము 100 నంబరుకు ఫోన్ చేసినా, పోలీస్‌స్టేషన్‌కు వెళ్లినా, రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించలేదని తెలిపారు. మళ్లీ హైకోర్టును ఆశ్రయించగా.. గతేడాది నవంబరులో రక్షణ కల్పించాలని ఆదేశించినా పోలీసులు పట్టించుకోలేదని చెప్పారు. కోర్టు ఆదేశాల మేరకు తాము మళ్లీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని, సినిమా థియేటర్‌లో చిత్రాలు నడవడానికి కూడా రెండు సినిమాలు బుక్ చేసుకున్నామని తెలిపారు. కబ్జాదారులు తమతో పాటు అక్కడికి వచ్చిన వారిని బెదిరించి, కాంప్లెక్స్ అద్దాలు పగులగొట్టి భయభ్రాంతులకు గురిచేశారని వివరించారు. దీంతో ఫిబ్రవరిలో మళ్లీ హైకోర్టులో కోర్ట్ ధిక్కరణ పిటిషన్ వేశామని చెప్పారు. స్థానిక సీఐ రమేష్ అక్కడ ఏమీ జరగడం లేదని న్యాయస్థానానికి తప్పుడు అఫిడవిట్ ఇచ్చాడని ఆరోపించారు. తమను కాంప్లెక్స్‌లోకి వెళ్లనివ్వడం లేదని, తన తండ్రిపై అక్రమ కేసులు పెట్టారని, తాను వస్తే మాదక ద్రవ్యాల కేసు పెడతామని, రహదారిపై దుస్తులు ఊడదీసి కొడతామని హెచ్చరించారని తెలిపారు.



సమావేశంలో తల్లిదండ్రులు రావి సుధాకర్,రావి సామ్రాజ్యంలతో కలిసి వివరాలు వెల్లడిస్తున్న బాధితుడు ఎన్నారై, టీడీపీ కార్యకర్త రావి మురళీమోహన్

కాంప్లెక్స్ కబ్జా కారణంగా అందులో పనిచేసే 40 మందికి పైగా ఉద్యోగులు జీవనోపాధిని కోల్పోయారని, పక్కనే తన భార్య పేరు మీద ఉన్న ఐస్ ఫ్యాక్టరీ కూడా మూతపడటంతో అక్కడి కార్మికులు ఉపాధి, ఆదాయం కోల్పోతున్నారని చెప్పారు. కేసుల భయంతో తన తండ్రి హైదరాబాద్ కు వచ్చి ఉంటున్నారని, తన తల్లి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుందని ఆమె ఒక్కతే అక్కడ ఒంటరిగా నివసిస్తుండగా.. ఆక్రమణదారులు ఆమెకు ఆహారం, ఔషధాలు అందకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. సీసీ కెమెరాల వైర్లు ధ్వంసం చేసి, ఇంటర్నెట్ సౌకర్యం నిలిపివేసి ఆక్రమణదారులు తమ ఆస్తిని పూర్తిగా తమ నియంత్రణలోకి తీసుకున్నారని తెలిపారు. పలుమార్లు చిలకలూరిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ, పోలీసులు దీనిని సివిల్ విషయంగా పరిగణించి చర్యలు తీసుకోలేదన్నారు. జాతీయ మానవ హక్కుల కమిషన్, హైకోర్టును ఆశ్రయించానని వెల్లడించారు. కోర్టు తీర్పు తమకు అనుకూలంగా వచ్చినప్పటికీ స్థానిక పోలీసులు దానిని అమలు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే అనుచరుల ప్రమేయం కారణంగా పోలీసులు సహకరించడం లేదని, తనపై, కుటుంబ సభ్యులపై అక్రమ కేసులు పెడుతూ, చంపేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. తనను ఎన్ కౌంటర్ చేస్తామని బెదిరిస్తున్నారని వాపోయారు. తమ ఆస్తి కబ్జా, బెదిరింపులపై తమ పార్టీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌కు పలుమార్లు ఫిర్యాదు చేశామన్నారు. తన కుటుంబం ఆర్థికంగా, మానసిక చిలకలూరిపేటకు పోలేక తల్లిని హైదరాబాద్‌కు పిలిపించుకుని ఈ సమావేశం పెట్టినట్లు చెప్పారు. న్యాయ పోరాటం కొనసాగిస్తానని, సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్ తమకు న్యాయం చేస్తారనే నమ్మకం ఉందని తెలిపారు.

అత్యాచారం, హత్య కేసులో ముగ్గురు నిందితులకు జీవితఖైదు

మాచర్ల రూరల్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మాచర్ల మండలం నాగులవరం పంచాయతీ పెద అనుపు చెంచుకాలనీలో అత్యాచారం, హత్యకు గురైన ఆశావర్కర్ రమావత్ నీలావతి కేసులో ముగ్గురు నిందితులకు కోర్టు జీవితఖైదు విధించడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మాచర్ల మండలం పెద అనుపు చెంచు కాలనీకి చెందిన రమావత్ నీలావతి (46) కొప్పునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అనుపు, బీకేవీ పాలెం చెంచు కాలనీల్లో ఆశ వర్కరుగా విధులు నిర్వహిస్తోంది. 2022 సెప్టెంబరు 16న సాయంత్రం 6 గంటలకు భర్త లస్కర్ నీలావతితో మాట్లాడి పొలానికి వెళ్లాడు. మరుసటి రోజు ఉదయం ఇంటికి రాగా నీలావతి ఇంట్లో కనిపించలేదు. నీలావతి తండ్రి లాలుతో కలిసి గ్రామంలో విచారించారు. రాత్రి తమ ఇంటి వైపు నీలావతి వచ్చిందని సెల్‌ఫోన్ పోయిందని చెప్పిందని మండ్లి ముత్తయ్య అనే వ్యక్తి వారికి చెప్పాడు. అదే సమయంలో బీకేవీ పాలేనికి చెందిన చావిటి చిన అంజి, శీలం అంజి, బైస్వామి కూలీ డబ్బులు కోసం తన వద్దకు వచ్చారని తెలిపాడు. ఆ ముగ్గురు బీకేవీపాలెంలో ఉన్న వెంకన్న అనే వ్యక్తి పోయిన సెల్‌ఫోన్ ఎక్కడుందో కనిపెడతాడని చెప్పడంతో నీలావతి ఆ గ్రామానికి వెళ్లిందని చెప్పాడు. దీంతో భర్త లస్కర్, గ్రామస్తులు వెంకన్నను విచారించగా తన వద్దకు వచ్చిన మాట వాస్తవమేనని, సెల్‌ఫోన్ స్విచ్చాఫ్ అయిందని, తరువాత రోజు వస్తే చూస్తానని చెప్పడంతో నీలావతితోపాటు ఆ ముగ్గురు వ్యక్తులు నడుచుకుంటూ వెళ్లారని చెప్పాడు. గతంలో నేర చరిత్ర ఉన్న చావిటి చిన అంజి, శీలం అంజిలను గ్రామస్తులు ఘట్టిగా ప్రశ్నించడంతో ముగ్గురం అత్యాచారం చేశామని, నీలావతి గొడవ చేయడంతో రాయితో తలపై కొట్టడంతో మృతి చెందిందని చెప్పారు. రోడ్డు పక్కన సమీపంలో రెండు బండరాళ్ల మధ్య నీలావతి మృతదేహాన్ని ఉంచి తాటాకులు కప్పినట్లు చెప్పి ఘటనా ప్రదేశాన్ని చూపారు. విషయాన్ని లస్కర్, గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించడంతో చావిటి చిన అంజి, శీలం అంజి, బైస్వామిలను అదుపులోకి తీసుకున్నారు. మృతురాలి భర్త లస్కర్ ఫిర్యాదు మేరకు అప్పటి విజయపురిసౌత్ ఎస్ఐ అనిల్‌కుమార్‌రెడ్డి నిందితులపై క్రైం నంబరు 82బై2022 సెక్షన్ 376డి, 376ఏ, 302, 201బై34ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. గుంటూరు అడిషనల్ జడ్జి కె.నీలిమా నిందితులపై నేరారోపణ రుజువు కావడంతో ముగ్గురికి జీవిత ఖైదు, రూ.70 వేల చొప్పున జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పునిచ్చారు.



శీలం బైస్వామి (ఫైల్)



చావిటి చిన అంజి (ఫైల్)



శీలం అంజి (ఫైల్)

ఏఎన్‌యూ పీజీ మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల

పెదకాకాని, జూన్ 3(ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోని పీజీ మొదటి సెమిస్టర్ పరీక్ష ల ఫలితాలను మంగళవారం విడుదల చేశారు. వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆలపాటి శివ ప్రసాదరావు వివరాలు వెల్లడించారు. ఎంఏ ఆర్కియాలజీ, ఎకనమిక్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్, హిస్టరీ, పర్ఫార్మింగ్ ఆర్ట్స్, డ్యాన్స్, అప్లైడ్ లింగ్విస్టిక్స్, ఎంసీఏ పీజీ కోర్సులతో పాటు డిప్లొమా ఇన్ ఫొటోగ్రఫీ ఫలితాలను సైతం వెలువరించామని సీఈ పేర్కొన్నారు. పునః మూల్యాంకనం కోసం జూన్ 10 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఇటీవల జరిగిన పీజీ ఫలితాలు కూడా అతి త్వరలో ప్రకటిస్తామని చెప్పారు.

ఏఐ పరిశోధనలకు డాక్టరేట్

పెదకాకాని, జూన్ 3(ఆంధ్రజ్యోతి): కృత్రిమ మేధ(ఆర్టిఫిషియల్ ఇంటిలి జెన్స్)పై ఏఎన్‌యూలో పరిశోధనలకు వీవీఐటీ కళాశాల సహాయ ఆచార్యులు సింహాద్రి మల్లికార్జునరావు డాక్టరేట్ పొందారు. ఏఎన్‌యూలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో వర్సిటీ తాత్కాలిక వీసీ ఆచార్య కంచర్ల గంగాధర్‌రావు స్వీయ పర్యవేక్షణలో ఈ పరిశోధన జరిగిందని మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. డాక్టర్ సింహాద్రి మల్లికార్జునరావు మాట్లాడుతూ తన పరిశోధన గ్రంథంలో పలు జాతీయ, అంతర్జాతీయ వ్యాసాలు ప్రచురితమైనట్లు పేర్కొన్నారు.



మల్లికార్జునరావును అభినందిస్తున్న ఇన్‌చార్జి వీసీ గంగాధరరావు


జగనాసుర పీడ విరగడై ఏడాది!

- గురజాల ఎమ్మెల్యే యరపతినేని



పిడుగురాళ్ల, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): జగనాసుర వధ జరిగి.. సైకో ప్రభుత్వం గద్దె దిగి ప్రజా ప్రభుత్వం ఎన్డీఏ అధికారం చేపట్టి నేటికి సంవత్సరం అయిందని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వన్‌సైడ్ మెజార్టీతోనే 164 సీట్లతో అధికారంలోకి వచ్చిన రోజు, ఆర్థిక వ్యవస్థ పతనం కావడానికి కారకుడైన జగన్‌మోహన్‌రెడ్డి గద్దె దిగిన రోజు.. ఒక పండుగ రోజు అన్నారు. ఎన్డీఏ శ్రేణుల్లో ఒక పండుగ లాంటి వాతావరణం జరుపుకునే పరిస్థితి ఆంధ్ర రాష్ట్రంలో ఉందన్నారు. కానీ, ఈ నయవంచక వైసీపీ నాయకులు దానిని వెన్నుపోటు దినంగా బావిస్తున్నారన్నారు. తల్లిని, చెల్లిని వంచించిన వాడు అసలు సిసలైన వెన్నుపోటు దారుడని, బాబాయిని గొడ్డలి పోటుతో చంపి గుండెపోటు అని నమ్మించే ప్రయత్నం చేసిన జగన్ నిజమైన వెన్నుపోటుదారుడు అని యరపతినేని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెనాలిలో గంజాయి తాగి కానిస్టేబుల్‌పై దాడి చేసిన వ్యక్తులను జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించడం దేనికి సంకేతమో వైసీపీ నాయకులు తెలపాలన్నారు.

వెన్ను పోటు, గొడ్డలి వేటు పేటెంట్ జగన్‌రెడ్డిదే



ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : వెన్ను పోటు, గొడ్డలి వేటు పేటెంట్ జగన్‌రెడ్డిదేనని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కుంభ కోణాల నుంచి ప్రజా దృష్టి మరల్చడానికి ధర్నాల డ్రామాను జగన్ ముఠా ఆడుతోందన్నారు. తొలి ఏడాదిలో పది శాతం హామీలను కూడా గత ప్రభుత్వం అమలు చేయలేదని గుర్తుచేశారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా తొలి ఏడాదిలో 70 శాతం హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ఐదు సంవత్సరాల్లో 85 శాతం హామీలకు జగన్ ప్రభుత్వం యగనామం పెట్టిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకొని రూ.లక్షల కోట్లు దోచుకొని అదే పార్టీకి వెన్ను పోటు పొడిచి వైసీపీ పార్టీని జగన్ స్థాపించాడన్నారు. శివ కుమార్ స్థాపించిన వైసీపీని జగన్ కబ్జా చేసి వెన్ను పోటు పొడిచాడన్నారు. ఎత్తుకొని పెంచిన బాబాయిని గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరాతకులను కాపాడుతూ రక్త సంబంధానికి వెన్ను పోటు పొడిచారన్నారు. ఆస్తి కోసం తల్లిని, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి కుటుంబ వ్యవస్థకే వెన్ను పోటు పొడిచాడన్నారు. మెగా డీఎస్సీ పై మాట తప్పి యువతకు వెన్ను పోటు పొడిచాడన్నారు.

సైకోలను పరామర్శించడం సిగ్గుచేటు



ఎమ్మెల్యే నరేంద్ర

పొన్నూరుటౌన్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): పులివెందుల శాసనసభ్యుడు జగన్‌రెడ్డి తెనాలిలో గంజాయి సైకోలను పరామర్శించడం సిగ్గుచేటని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ మంగళవారం అన్నారు. మరోసారి సైకోలను మానసికంగా జగన్‌రెడ్డి సిద్ధం చేస్తున్నారని ఆరోపించారు. జగన్ పర్యటన సందర్భంగా పోలీస్ వాహనంపైకి ఎక్కి హల్‌చల్ చేయడం జగన్ 2.0కి నిదర్శనమన్నారు. తెనాలిలలో సైకోల వికృత చేష్టలకు ప్రజలు భయాందోళనలు ఉన్నాయన్నారు. ప్రజలు జగన్‌రెడ్డిని ఓడించినా ఆయన వైఖరిలో మార్పు రాలేదన్నారు. జగన్ లాంటి వ్యక్తులకు ప్రజల్లో తిరిగే నైతిక హక్కు.. ప్రజాస్వామ్యంలో ఉండే హక్కు లేదన్నారు. 2.0 చూపిస్తానంటూ సైకోలను ఉసిగొలిపి అరాచకాలను మళ్లీ మొదలు పెట్టే ప్రయత్నం జరుగుతోందని హెచ్చరించారు. పోలీస్ వాహనం పైకి ఎక్కి హల్ చల్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నరేంద్రకుమార్ డిమాండ్ చేశారు.

రేపు జీడీసీసీ బ్యాంకు చైర్మన్

మక్కెన ప్రమాణ స్వీకారం

గుంటూరు, జూన్ 3(ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు గురువారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. డీసీసీబీ చైర్మన్‌గా మక్కెనను నియమిస్తూ ఇటీవల ప్రభుత్వం నుంచి అధికారిక ఉత్తర్వులు విడుదలైన విషయం తెలిసిందే. ఉదయం 11 గంటలకు గుంటూరు బ్రాడీ పేటలోని ఎన్‌టీఆర్ సహకార భవన్‌లో ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగుతుందని అధికారులు తెలిపారు. కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లాలోని ఎమ్మెల్యేలు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

డీసీఎంఎస్ చైర్మన్‌గా హరిబాబు

జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్‌గా వడ్రాణం హరిబాబు గురువారం బాధ్యతలు స్వీకరించనున్నారు. జిల్లా కోర్టు రోడ్డులోని డీసీఎంఎస్ కార్యాలయంలో ఆయన అధికారుల నుంచి బాధ్యతలు తీసుకుంటారు. చైర్మన్ హరిబాబుకు ఈ నెల 14న ఆత్మీయుల అభినందన సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.

ద్విచక్ర వాహనదారుడిపై దారి దోపిడీ

- నిందితుడికి 21 ఏళ్లు..నాలుగు జిల్లాల్లో 27 కేసులు

ప్రత్తిపాడు, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): నగదు కోసం ద్విచక్ర వాహనదారుడిపై ముగ్గురు యువకులు దారి దోపిడీకి పాల్పడిన ఘటన మంగళవారం ఉదయం నిమ్మగడ్డవారిపాలెంలో చోటు చేసుకుంది. తుమ్మలపాలేనికి చెందిన శాకమూరి శ్రీనివాసరావు తన గొర్రెల వద్దకు వెళ్తుండగా అతనిపై దాడి చేసి, జేబులోని నుంచి రూ.3,500 నగదు లాక్కుని నంబరు ప్లేటు లేని బైక్ పై అక్కడి నుంచి వెళ్లిపోయారు. బాధితుడు విషయాన్ని బంధువులకు తెలపడంతో అప్రమత్తమయ్యారు. దుండగులు ముగ్గురూ బోయపాలెం వద్ద మద్యం దుకాణంలో మద్యం తాగుతుండగా.. వారిని పట్టుకునే ప్రయత్నం చేశారు. ఒకరిని దొరకబుచ్చుకోగా ఇద్దరు పరారయ్యారు. అతనిని ప్రత్తిపాడు పోలీసులకు అప్పగించారు. పట్టుబడిన వ్యక్తి నరసరావుపేటకు చెందిన దేవర భవానీ ప్రసాద్‌గా గుర్తించారు. అతని వయస్సు 21 సంవత్సరాలు. అతనిపై నాలుగైదు జిల్లాల పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్‌లలో 27 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ప్రత్తిపాడు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

'ఏటీఎం' దొంగ అరెస్ట్

తాడేపల్లి, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): ఏటీఎంల వద్ద కాపు కాసి నగదు తీయడం రాని వారిని మోసం చేసే వ్యక్తిని మంగళవారం తాడేపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ ప్రతాప్ వివరాల మేరకు.. ఉండవల్లి కూడలిలో ఏసీబీఐ బ్యాంకు ఏటీఎం వద్ద ఓ వృద్ధురాలి ఏటీఎం కార్డును ఓ వ్యక్తి మారుస్తున్న సమయంలో పక్కనే ఉన్న బ్యాంకు సిబ్బంది గమనించారు. సదరు వ్యక్తిని పట్టుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని ఎస్ఐ తెలిపారు. నిందితుడు ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీం పట్నం ప్రాంతానికి చెందిన పి.సురేష్ గా గుర్తించారు. అతను ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నట్లు గుర్తించామని, గతంలోనూ సురేష్‌పై పలు కేసులు ఉన్నాయని వెల్లడించారు.



పోలీసులు అదుపులోకి తీసుకున్న నిందితుడు సురేష్ (రెడ్ టీ షర్ట్ వ్యక్తి)

ఈజిప్టులో అఖిలపక్ష బృందం



కైరోలోని జమాలెక్‌లో అల్-హొర్రెయా పార్కులో మహాత్మాగాంధీకి నివాళులర్పిస్తున్న అఖిలపక్ష ఎంపీల బృందం

నరసరావుపేట టౌన్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు వ్యూహాత్మక ప్రణాళికతో ప్రపంచ పర్యటన నిర్వహిస్తున్న అఖిలపక్ష బృందాల్లో ఒకటైన సుప్రియా సూలే నేతృత్వంలోని బృందం మంగళవారం ఈజిప్టులో పర్యటించింది. ముందుగా కైరోలోని జమాలెక్‌లోని అల్-హోర్రెయా పార్కులో మహాత్మా గాంధీకి ఈ ప్రతినిధి బృందం నివాళులర్పించింది. ఈ బృందం ఆ దేశంలోని ప్రస్తుత, మాజీ మంత్రులు, ప్రముఖ రచయితలు, సమాజికర్తలు, నాయకులతో సహా ఈజిప్టులోని కీలక సంభాషణ కర్తలతో కూడా చర్చలు జరుపుతోంది. ఉగ్రవాద నిరోధకతపై సన్నిహిత ద్వైపాక్షిక సహకారం గురించి వివరిస్తూ దేశ సహకారాన్ని కోరుతున్నారు. బృందంలో ఎంపీలు సుప్రియా సూలే, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు.

పరువు గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు: గాదె



సమావేశంలో మాట్లాడుతున్న గాదె వెంకటేశ్వరరావు, పార్టీ శ్రేణులు

తెనాలిరూరల్, జూన్3(ఆంధ్రజ్యోతి): ఐతానగర్‌లో రౌడీయిజాన్ని పెంచేలా పాలన చేసింది జగన్ ప్రభుత్వమేనని.. కూటమి రావడంతో వాటిని అనగదొక్కుతుంటే నీచరాజకీయాలకు తెరలేపి కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసీపీ పూనుకోవడం బాధాకరమని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. జగన్ తెనాలి పర్యటనను ఖండిస్తూ పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. గతంలో ఏ రాజకీయ నాయకుడు చేయని విధంగా జగన్ తెనాలిలో పర్యటించి రౌడీషీటర్లకు మద్దతుగా నిలిచారన్నారు. ఒకప్పుడు ఐతానగర్ పేరు చెబితే ఎంతో ప్రశాంతంగా ఉండేదని వైసీపీ ఐదేళ్ల పాలనలో రౌడీలకు, మహిళలపై హత్యాచారాలకు, దోపిడీలకు, గంజాయికి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని ఆరోపించారు. మంత్రి మనోహర్ రౌడీయిజం, గంజాయి, అసాంఘిక కార్యకలాపాలను ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించవద్దని పోలీస్ శాఖకు కచ్చితమైన ఆదేశాలిచ్చారన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.25 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	116, 124, 135
చికెన్ విత్ స్కిన్(కిలో)	220.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	230.00

బాపట్ల వార్తలు

అక్రమాలకు పాల్పడితే చర్యలు

● జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి ఈబీ విలియమ్స్

బాపట్ల, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : రేషన్ దుకాణాల నిర్వహణలో అక్రమాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి ఈబీ విలియమ్స్ హెచ్చరించారు. పట్టణంలోని రేషన్ దుకాణాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. దుకాణాలలో ఉన్న రేషన్, రికార్డులను పరిచూచి పలు సూచనలు చేశారు. కార్డు హోల్డర్లకు సక్రమంగా రేషన్ అందించాలని చెప్పారు. దివ్యాంగులు, వృద్ధులకు ఇళ్ళ వద్ద కెళ్ళి రేషన్ అందించాలని తెలిపారు. అనంతరం పట్టణంలోని పలుచోట్ల వృద్ధులు, దివ్యాంగుల వద్దకెళ్ళి రేషన్ అందించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ ఓంకార్, డీలర్ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



రేషన్ దుకాణంలో తనిఖీలు చేస్తున్న జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి ఈబీ విలియమ్స్

సారాతో అనారోగ్యం.. విక్రయిస్తే నేరం

● జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి.వెంకటేశ్వర్లు

బాపట్ల, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : నాటు సారా సేవిస్తే అనారోగ్యానికి గురవుతారని, విక్రయిస్తే నేరానికి పాల్పడినట్లని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి.వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని వెదుళ్ళపల్లి పోలీసుస్టేషన్ సిబ్బంది, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులతో కలిసి ప్రచార రథంతోపాటు కళాజాత బృందంతో కలిసి గ్రామాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎక్సైజ్ అధికారి మాట్లాడుతూ నాటుసారా తయారు చేసినా, అమ్మినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. స్వావర్ధుపురం, బేతపూడి తదితర గ్రామాలలో నాటుసారా తయారీ చేసినట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. రెండు గ్రామాలను సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ పి.గీతిక, ఎస్ఐలు డి.ప్రభుదాసు, ఎస్.మౌనిక, వెదుళ్ళపల్లి ఎస్ఐ భాగ్యరాజు, చినగంజాం డి.అడిక్షన్ సెంటర్ కో ఆర్డినేటర్ నాగూర్‌బాషా, సీనియర్ కౌన్సిలర్ ఎస్‌కే ఎ.బషీర్, రెడ్‌క్రాస్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



నాటు సారా వలన కలిగే అనర్థాలు గురించి అవగాహన కల్పిస్తున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు

కుడో పోటీలలో దివ్యతేజ్‌కు బంగారు పతకం

బాపట్ల, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : మహారాష్ట్రలోని పూణెలో జరిగిన మూడో జాతీయ కుడో పోటీలలో ఆంధ్రప్రదేశ్ నుంచి బాపట్ల క్రీడాకారుడు కె.దివ్యతేజ్ మొదటిసారిగా పాల్గొని పురుషుల విభాగంలో రాష్ట్రానికి బంగారు పతకం అందించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ అనిమినీ రవినాయుడును కలిశారు. ఆయన దివ్యతేజ్‌ను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి రాష్ట్రానికి మంచి పేరుతేవాలన్నారు. కుడో క్రీడలో జాతీయ స్థాయిలో పాల్గొని పతకాలు సాధించిన క్రీడాకారులకు అందాల్సిన ప్రోత్సాహకాలు త్వరలో అందజేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా రవితేజ్‌ను ఆంధ్రప్రదేశ్ కుడో అసోసియేషన్ అధ్యక్షుడు అలూరి శశిధర్, వైస్ ప్రెసిడెంట్ అడే కిరణ్‌కిషోర్, సెక్రటరి రవిబాబు, కోశాధికారి ఎ.అనురాధ, బాపట్ల అధ్యక్షుడు బి.రామకోటిరెడ్డి తదితరులు ఆయనను అభినందించారు.



మెడల్స్ సాధించిన దివ్యతేజ్‌ను అభినందిస్తున్న ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు తదితరులు

అభయాంజనేయస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి

● రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాండ్ర

కర్లపాలెం, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : శ్రీ అభయాంజనేయస్వామి ఆశీస్సులు అందరిపై మెండుగా ఉండాలని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు. కర్లపాలెం మండలం పాత నందాయపాలెం గ్రామపెద్దల ఆహ్వానం మేరకు గ్రామంలో ఉన్న శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. గ్రామ పెద్దలు ఏర్పాటు చేసిన భారీ అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆక్వా పారిశ్రామిక వేత్త అక్కల రమణరెడ్డి, సీనియర్ మాజీ సైనికులు సుంకర శేషగిరిరావు, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చలికొండ వెంకటకృష్ణారావు, గ్రామపెద్దలు తదితరులుపాల్గొన్నారు.



శ్రీఅభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న తాండ్ర సాంబశివరావు తదితరులు

దైవ దర్శనానికి వెళ్ళి బాపట్ల వాసి మృతి

● నలుగురికి తీవ్ర గాయాలు

బాపట్ల రూరల్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : దైవ దర్శనానికి వెళ్ళి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదంలో బాపట్ల మండలం గుడిపూడి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. బాపట్ల మండలం గుడిపూడి గ్రామానికి చెందిన 16 మంది దైవదర్శనం కోసం పెనుగంచిప్రోలుకు ప్రయాణమై వెళ్ళారు. 11 మంది ట్రాక్టర్‌లో వెళ్ళగా మరో అయిదుగురు కారులో వెళ్ళారు. తిరుగు ప్రయాణంలో ఇబ్రహీంపట్నం మండలం కిల్సేపురం గ్రామం వద్ద కారుకు ఎదురుగా వెళుతున్న ఇసుక లారీ రోడ్డు పక్కకు తిప్పటంతో వెనుక నుంచి కారు ఇసుక లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో వెంపరాల ఆంజనేయులు (40) అక్కడికక్కడే మృతి చెందగా కారులో ఉన్న మృతుడి బంధువులు ఉమేష్, శ్రీను, ముత్యాలయ్య, కిరణ్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. దైవదర్శనంకెళ్ళి తిరిగి వస్తుండగా ఈ ప్రమాద ఘటన జరగటంతో గుడిపూడి గ్రామప్రజలు, క్షతగాత్రుల కుటుంబ సభ్యులు శోక సముద్రంలో మునిగారు.



వెంపరాల ఆంజనేయులు మృతదేహం

నిలిచిన పాఠశాల అభివృద్ధి పనులు

● గత ప్రభుత్వంలో పక్కదారిపట్టిన నిధులు
● విద్యార్థులకు తప్పని ఇక్కట్లు
● కూటమి ప్రభుత్వం దృష్టిసారించాలని వేడుకోలు

రేపల్లె, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): నాడు-నేడు పథకంలో చేపట్టిన పాఠశాల అదనపు తరగతి గదుల భవనాలు ఎక్కడికక్కడ అసంపూర్తిగా నిలిచిపోయాయి. జగన్‌మోహన్‌రెడ్డి నాడు-నేడు కింద వచ్చిన నిధులను పక్కదారి పట్టించటంతో నియోజకవర్గంలోని పాఠశాలల భవన నిర్మాణాలు రెండుసంవత్సరాల క్రితమే నిలిచిపోయాయి. రేపల్లె నియోజకవర్గంలోని రేపల్లె, రూరల్, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల్లో 40 పాఠశాలలుపైగానే నాడు-నేడు కింద అదనపు తరగతుల గదుల భవననిర్మాణ పనులు మధ్యంతరంలోనే నిలిచిపోయాయి. దీంతో ఆయా భవనాలు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. రేపల్లె పట్టణంలోని 3వ వార్డులోని మున్సిపల్ స్కూల్లో 10 గదుల నిర్మాణం లింటల్ శ్లాబ్‌తోనే ఆగిపోయింది. భవనం చుట్టూ గదుల్లో పిచ్చిమొక్కలు పెరిగిపోయి శిథిలావస్థకు చేరుకుంటుంది. 11వ వార్డులోని ఆంధ్రరత్న ఉన్నత పాఠశాలల్లో 10తరగతి గదుల భవనం లింటల్‌శ్లాబ్‌తోనే ఆగిపోయింది. నగరం మండలంలో పెద్దవరం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో గదులు నిర్మించారే తప్పా 2వ అంతస్తు పిల్లర్స్‌తో ఆపివేశారు. గోడలకు కనీసం ప్లాస్టింగ్ చేసిన దాఖలాలు లేవు. చేసేది లేక అసంపూర్తి భవనంలోనే విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. చెరుకుపల్లి మండలంలో జడ్పీ ఉన్నత పాఠశాల్లో భవనం నిర్మించారే తప్పా దర్వాజాలు, కిటికీలు కింద ఫ్లోరింగ్ విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చేయలేదు. చెరుకుపల్లి మండలం నడింపల్లి గ్రామంలో ఎంపీయూపీ పాఠశాల భవనం లింటల్‌శ్లాబ్‌తో ఆగిపోయింది. చెరుకుపల్లి కొత్తపేటలో రెండుగదుల భవనం, గుళ్ళపల్లి పాఠశాలల్లో రెండు గదులు, కనగాల రెండు, 13 పాఠశాలల భవనాలు మధ్యలోనే నిలిచిపోయాయి. నిజాంపట్నం మ ండలంలో 11 పాఠశాలల భవనాలు మధ్యలో ఆగిపోయాయి. బేస్‌మెంట్ లెవల్లో కొన్ని ఆగిపోయాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురౌవుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేయకపోవటంతో కాంట్రాక్టర్లకు నగదు చెల్లించకపోవటంతో ఎక్కడి పనులు అక్కడ నిలిపివేసి రెండు సంవత్సరాలు కావొస్తుంది. మొదటి బిల్లు మాత్రమే వచ్చిందని, 40 పాఠశాలలకు రూ.30కోట్లుపైనే నిధులుకావాల్సి ఉందని విద్యాశాఖాధికారులు తెలుపుతున్నారు. కూటమి ప్రభుత్వం దృష్టిసారించి అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనాలను పూర్తి చేయాలని తీరప్రాంత వాసులు కోరుతున్నారు.



రేపల్లెలోని 3వ వార్డు మున్సిపల్ హైస్కూల్లో మధ్యలో నిలిచిపోయిన నాడు-నేడు పాఠశాల భవనం



రేపల్లె 11వ వార్డులోని ఆంధ్రరత్న స్కూల్లో నాడునేడు కింద నిధులు మంజూరుకాక మధ్యలో నిలిచిపోయిన పాఠశాల భవనం



చెరుకుపల్లి మండలం నడింపల్లిలో సగంలో నిలిచిపోయిన పాఠశాల భవనం

దుర్మార్గ పాలన నుంచి విముక్తి పొంది ఏడాది

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు, బావుడా చైర్మన్ సలగల
● 85 శాతం హామీలు అమలు చేసిన కూటమి ప్రభుత్వం

బాపట్ల, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో దుర్మార్గ పాలన నుంచి ప్రజలు విముక్తి పొంది ఏడాది పూర్తయ్యిందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు అన్నారు. బాపట్లలో మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ఎన్నో విజయాలు సాధించినట్లు తెలిపారు. ఇచ్చిన హామీలలో 85 శాతం అమలు చేయటం జరిగిందన్నారు. దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలెండర్లు, 1200 కోట్లతో రోడ్ల మరమ్మతులు, 203 అన్నక్యాంటీన్‌లు, మత్స్యకారులకు రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచి మత్స్యకార భరోసా ఇవ్వటం జరిగిందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయటమే కాక రైతులకు చెల్లించాల్సిన బకాయిలు 1674 కోట్ల రూపాయలు ఇవ్వటం జరిగిందన్నారు. 990 కోట్ల రూపాయలు 4,500 గ్రామాలకు ఇచ్చి గ్రామాభ్యుదయానికి పాటుపడటం జరిగిందన్నారు. 2025-2026 సంవత్సరంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి 47,456 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టారన్నారు. 50 వేల కోట్ల రూపాయలతో నెల్లూరులో సిట్రో కెమికల్ ఇండస్ట్రీ, విశాఖపట్నంలో టీసీఎస్, అమరావతిలో టాటా సెంటర్ ఫర్ ఎక్సలెన్సీ తీసుకురావటం జరిగిందన్నారు. 1877 కోట్ల రూపాయలతో నక్కపల్లి దగ్గర బల్క్ డ్రగ్ ఇండస్ట్రీ, అనకాపల్లిలో స్టీల్ ఇండస్ట్రీ, 2.8 లక్షల కోట్ల రూపాయలతో వివిధ రకాల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయటం జరిగిందన్నారు. రూ.6,177 కోట్లతో 7 రైల్వే ప్రాజెక్టులు, రూ.4,593 కోట్లతో 320 కిలోమీటర్ల పొడవున నేషనల్ హైవే రోడ్లు మంజూరు చేయటం జరిగిందన్నారు. రూ.3,044 కోట్లతో 245 కిలోమీటర్ల మేర 7 జాతీయ రహదార్లు ప్రారంభించారన్నారు. జూన్ 12వ తేదీ నుంచి తల్లికి వందనం అందిస్తామన్నారు. పోలవరం పూర్తి చేయటానికి కేంద్రం నుంచి నిధులు తీసుకురావటం జరిగిందన్నారు. పోలవరం పూర్తయితే రాష్ట్రం సస్యశ్యామలమౌతుందన్నారు. అదేవిధంగా అమరావతి నిర్మాణం పూర్తయితే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెద్దఎత్తున వస్తాయన్నారు. దీనిపై విజ్ఞత లేనివారు ఎన్ని విమర్శలు చేసినా ముఖ్యమంత్రి పట్టుదలతో నిత్యకృషీవలుడిగా పని చేస్తున్నారని సలగల రాజశేఖర్‌బాబు పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు, బావుడా చైర్మన్ రాజశేఖర్‌బాబు

ఫొటోగ్రాఫర్ నాగేశ్వరరావు మృతికి సంతాపం

బాపట్ల, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : మీడియా ఫొటోగ్రాఫర్‌గా, గుర్తింపు పొందిన జర్నలిస్టుగా జి.నాగేశ్వరరావు పనిచేశారని ఆయన అకాల మృతికి సాహితిభారతి రచయితలు, కవులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సాహితి భారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ, ఆదం షఫి, ఎం.మాల్యాద్రిరావు, ఎన్.కృష్ణ, ఎం.జాకబ్, ఎంఎల్‌వీ ప్రసాద్, బందబాబు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, డి.శామ్యూల్, వెంకు సనాతని, కామరాజు కాళీదాసు, డాక్టర్ శ్రీనివాస్, దివి శ్రీనివాసమూర్తి తదితరులు నాగేశ్వరరావు మృతికి సంతాపం తెలిపి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.



నాగేశ్వరరావు (ఫైల్)

వృద్ధురాలికి రేషన్ సరుకులు పంపిణీ

పిట్టలవానిపాలెం, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మంతెనవారిపాలెం గ్రామసచివాలయ పరిధిలోని మంతెనవారిపాలెం గ్రామసర్పంచ్ లక్కంరాజు ఆదిలక్ష్మీ వెంకటపతిరాజు, పంచాయతీ కార్యదర్శి కె.వసుంధరలక్ష్మి, వీఆర్వో నాగజ్యోతి, సచివాలయ సిబ్బంది మంగళవారం వృద్ధురాలి ఇంటికి వెళ్లి రేషన్ పంపిణీ చేశారు.



వృద్ధురాలి ఇంటికెళ్ళి రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్న గ్రామసర్పంచ్ ఆదిలక్ష్మీ వెంకటపతిరాజు, కార్యదర్శి కె.వసుంధర లక్ష్మి తదితరులు

టీబీ రహిత భారత్‌కు సహకరించాలి

రేపల్లె, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : టీబీ రహిత భారత్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని డాక్టర్ నాగరాజు అన్నారు. కూచినపూడి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు మంగళవారం జాతీయ క్షయనిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అధికంగా దగ్గు వస్తున్నా, నోటివెంట రక్తం పడుతున్నా, వంటిపై మచ్చలు ఉన్న యెడల తక్షణమే వైద్యాధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, కూచినపూడి పీహెచ్‌డీ సూపర్‌వైజర్ మురళి, సాంబశివరావు, ఎంపీహెచ్‌వో మాధవి పాల్గొన్నారు.



జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రేపల్లె, జూన్ 3(ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని 11 కేవీ ఫీడర్ పేటేర్‌లో విద్యుత్‌లైన్లు మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడనున్నదని విద్యుత్ శాఖ ఏడీఈ డి.శ్యామ్‌సుధాకర్‌బాబు తెలిపారు. రేపల్లెలోని బస్టాండ్ నుంచి ఇసుకపల్లి సెంటర్ వరకు ఎడమవైపు ఉన్న ఏరియా, ఇసుకపల్లి ఉప్పూడిరోడ్డు, గరువురోడ్డు, రేపల్లె రూరల్ మండల పరిధిలోని ఉప్పూడి, పేటేరు, మోర్లవారిపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నదని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

కొల్లూరు, భట్టిప్రోలు పరిధిలో..

కొల్లూరు, భట్టిప్రోలు, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని కొల్లూరు, భట్టిప్రోలు విద్యుత్ శాఖ ఏఈలు కె.సుధాకరబాబు, శాంతకుమారిలు మంగళవారం తెలిపారు. కొల్లూరు సబ్ స్టేషన్ పరిధిలో దోనేపూడి ఫీడర్ కింద మరమ్మతుల దృష్ట్యా దోనేపూడి, చినపులివర్రు, కోటిపల్లి, భట్టిప్రోలు మండలం వెల్లటూరు పరిధిలో కొన్ని ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందన్నారు. భట్టిప్రోలు పంచాయితీ పరిధిలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

వేమూరు సబ్ స్టేషన్ పరిధిలో....

వేమూరు, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : వేమూరు సబ్ స్టేషన్ పరిధిలోని వేమూరు ఫీడర్‌పై బుధవారం మరమ్మతులు పనులు చేపట్టనున్నట్లు ఏఈ గోపి తెలిపారు. వేమూరు, జంపని రోడ్డు ఏరియాలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఐదు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

చుండూరు మండల పరిధిలో...

చుండూరు(అమృతలూరు) జూన్, 3 (ఆంధ్రజ్యోతి) : నేడు చుండూరు మండల పరిధిలోని గ్రామాల్లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మంగళవారం తెలిపారు. విద్యుత్ లైన్‌లో మరమ్మతుల కారణంగా మున్నంగిపాలెం, నడిగడ్డపాలెం, గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు.

వృద్ధులకు ఇళ్ళ వద్దనే రేషన్ : తహసీల్దార్

రేపల్లె, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : పట్టణ, మండల పరిధిలో 65 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్దనే రేషన్ ఇవ్వాలని తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రేషన్ డీలర్లకు, సచివాలయ సిబ్బందికి మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని, నిర్ణీత సమయాల్లో దుకాణాలు తెరిచి ఉండాలని, అవినీతి, అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ సిబ్బంది, వార్డు సెక్రటరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు

వెన్నుపోటు, గొడ్డలివేటు పేటెంట్ జగన్‌రెడ్డిదే

● రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ

రేపల్లె, జూన్ 3(ఆంధ్రజ్యోతి) : వెలుగులోకి వస్తున్న కుంభకోణాల నుంచి ప్రజల దృష్టి మళ్ళించటానికే వెన్నుపోటు ధర్నాలు, డ్రామా జగన్ ముఠా ఆడుతున్నారని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ అన్నారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ను అడ్డం పెట్టుకుని లక్షల కోట్లు దోచుకుని ఆ పార్టీకే వెన్నుపోటు పొడిచి వైసీపీని స్థాపించారన్నారు. ఎత్తుకుని పెంచిన బాబాయ్‌ని గొడ్డలి వేటుతో అంతం చేసిన కిరాతకులను కాపాడుతూ రక్తసంబంధానికే వెన్నుపోటు పొడిచారన్నారు. ఆస్థి కోసం తల్లిని, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచింది జగన్‌కాదా అని ప్రశ్నించారు. మద్యపాన నిషేధంపై మాటతప్పి మడమ తిప్పి విషపూరిత మద్యం పోసి పేదల ఆరోగ్యానికే వెన్నుపోటు పొడిచారన్నారు. మెగా డీఎస్సీపై మాట తప్పి అన్న క్యాంటిన్లు రద్దు చేసి పేదలకు కార్మికులకు వెన్నుపోటు పొడిచారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించి వెనుకబాటుదారులకు వెన్నుపోటు పొడిచి కోట్ల రూపాయలు దోచుకున్నారన్నారు. అలాంటి వ్యక్తి నీతులు మాట్లాడుతుంటే ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, తాడిపర్తి మల్లికార్జున్‌రావు, జీవీ నాగేశ్వరరావు, పిన్నిబోయిన లక్ష్మీనరసింహ, కూచిపూడి మోహన్‌రావు, టిసాయిబాబు, దున్నా జయప్రద, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, ఎన్‌వీ ఉమామహేశ్వరరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ

గంజాయి బ్యాచ్‌ని ప్రోత్సహిస్తున్న జగన్

● జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అనురాధ

వేమూరు, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : గంజాయి మత్తులో ఆగడాలు చేస్తూ ప్రజలను ఇబ్బంది పెట్టడమే కాకుండా పోలీసులపై తిరగబడుతున్న గంజాయి బ్యాచ్‌కి మద్దతు ఇస్తున్న జగన్మోహనరెడ్డి ప్రజలకు ఏమని సందేశం ఇస్తారని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ ప్రశ్నించారు. ఆమె మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ, తెనాలి పట్టణంలో గంజాయి మత్తులో పోలీసులపై తిరగబడిన యువకులను పోలీసులు మందలిస్తే దాన్ని ఆసరాగా చేసుకుని రాష్ట్రంలో ఏదో జరిగిపోతుంది అన్నట్లుగా వైసీపీ అధినేత జగన్ పరామర్శ యాత్ర చేయడం ఆయనకే తగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో గడిచిన కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమంతో కూడిన సుపరిపాలన అందిస్తుంటే దాన్ని చూసి ఓర్వలేక ప్రభుత్వ ప్రతిష్ఠను దిగజార్చాలన్న ఉద్దేశ్యంతో వైసీపీ నేతలు ఇలాంటి అరాచకాలకు పాల్పడుతున్నారని అనురాధ విమర్శించారు. జగన్ ఎన్ని కుయుక్తులు పన్నినా రాష్ట్ర ప్రజలు జగన్ అరాచక పాలన మరిచిపోరని అనురాధ తెలిపారు. ఇకనైనా వైసీపీ నేతలు రాష్ట్ర అవసరాలకు, ప్రజా సంక్షేమానికి సూచనలు చేస్తే ప్రజలు హర్షిస్తారు తప్ప కావాలని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తే ప్రజలు జగన్‌ను నమ్మే పరిస్థితి లేదని గ్రహించుకోవాలని ఆమె హితవు పలికారు.



మాట్లాడుతున్న సోమరౌతు అనురాధ

ఛత్రపతి శివాజీ స్ఫూర్తిగా హిందూ ధర్మపరిరక్షణ

భట్టిప్రోలు (కొల్లూరు), జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : ఛత్రపతి శివాజీ స్ఫూర్తిగా హిందూ ధర్మపరిరక్షణకు పాటు పడాలని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు అన్నారు. అద్దేపల్లి ఎస్టీ కాలనీలోని సీతారామాలయంలో మంగళవారం మండల కన్వీనర్ వేల్పూరి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన మండల సమావేశంలో ధర్మ ప్రచారక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఈ నెల 9వ తేదీన ఛత్రపతి శివాజీ పట్టాభిషేకం జరిగిన రోజు కావడంతో హిందూ సామ్రాజ్య దినోత్సవంగా జరుపుకుని ఆయన స్ఫూర్తిగా హిందూ ధర్మ పరిరక్షణకు పాటు పడాలని పిలుపునిచ్చారు. 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు మండల స్థాయి సమావేశాలు, 14వ తేదీ సత్సంగం, 6, 23వ తేదీలలో ఏకాదశి నగర సంకీర్తనలు, 11వ తేదీన రైతులు సుభిక్షంగా ఉండాలని ఆలయాల్లో ఏరువాక పౌర్ణమి హారతులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ కృష్ణయ్య, చల్లంచర్ల కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హేమశంకరరావు

పాడి రైతులకు సంగం డెయిరీ చేయూత

రేపల్లె, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : పాడి పరిశ్రమ అభివృద్ధికి, పాడి రైతు సంక్షేమానికి సంగం డెయిరీ కట్టుబడి ఉంటుందని సంగం డెయిరీ డైరెక్టర్ నల్లా వెంకటకృష్ణప్రసాద్ అన్నారు. రేపల్లె ఏరియా బీఎంసీల కార్యాలయంలో టీఆర్‌ఎఫ్, ప్రొడ్యూసర్స్ వెల్ఫేర్ స్కీమ్‌లో సభ్యులుగా ఉండి అనారోగ్యంతో మృతిచెందిన వారికి మంగళవారం చెక్కులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఊచావారిపాలెం సొసైటీలో పాలు పోస్తూ అనారోగ్యంతో మృతి చెందిన పాల ఉత్పత్తిదారుడు తుమ్మా సాంబిరెడ్డి కుటుంబానికి రూ.50 వేల చెక్కు, పెనుమూడి సొసైటీలో మృతి చెందిన మరకా యానాది కుటుంబానికి రూ.60 వేల చెక్కు, కామినేనివారిపాలేనికి చెందిన యేమినేని శ్రీనివాసరావు కుటుంబానికి రూ.60 వేలు, పెనుమూడికి చెందిన పాతూరి సాంబశివరావు కుటుంబానికి రూ.60 వేల చెక్కులు మొత్తం రెండు స్కీమ్‌లుకలిపి రూ.2 లక్షల 30 వేల నగదును అందించటం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జోనర్ మేనేజర్ టి.వీరేందర్, కో ఆర్డినేటర్ నవీన్‌గౌడ్, పశు వైద్యులు డి.రాకేష్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



పాల ఉత్పత్తిదారులకు నగదు చెక్కులను అందిస్తున్న సంగం డెయిరీ డైరెక్టర్ ఎన్‌వీకే ప్రసాద్

6న పాత భవనాల మెటీరియల్‌కు బహిరంగ వేలం

చెరుకుపల్లి, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : చెరుకుపల్లి మండలంలోని కావూరు గ్రామంలో శిథిలావస్థలో ఉన్న ఏపీ రెసిడెన్షియల్ స్కూల్లో గల పాత భవనాలు పడగొట్టి దానిలో మెటీరియల్స్ తీసికొనిపోవు నిమిత్తం బహిరంగ వేలంను ఈనెల 6వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ పి.నాగమణి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదేరోజున సీల్డ్‌కవర్ తెరవబడునని, ప్రాసెసింగ్ రుసుం రూ.2000, ధరావత్తు సొమ్ము రూ.5000ను 5వ తేదీ సాయంత్రం 5గంటల లోపు ప్రిన్సిపాల్, ఏపీఆర్ఈఎస్ స్కూల్, కావూరు ఫర్ గర్ల్స్ పేరున డీడీ రూపంలో చెల్లించి వేలం షరతులకు లోబడి పాటలో పాల్గొనాలని కోరారు. వివరాలకు 8712625041ను సంప్రదించాలన్నారు.

● నాణ్యత, రుచిలో తగ్గేదే లేదు
● తెలుగు రాష్ట్రాలతో పాటు విదేశాలకు ఎగుమతి

ఆవకాయకు కేరాఫ్ పెదపులివర్రు

● జీవనోపాధిగా మొదలై..ఎంతో మందికి నేడు ఉపాధి
● రాణిస్తున్న మల్లిపెద్ది విజయలక్ష్మి


సిద్ధం చేసిన ఆవకాయ పచ్చడి


మామిడికాయలను ముక్కలుగా కోస్తున్న మహిళలు

రేపల్లె, జూన్ 3(ఆంధ్రజ్యోతి): ఆవకాయ పచ్చడి లేని తెలుగువారి ఇల్లు ఉండదు. ఆవకా య లేకుండా భోజనం పూర్తి చేయని వారు ఉండరు. వేసవి వచ్చిందంటే ఊరగాయలు, ముఖ్యంగా ఆవకాయ ప్రతి వం టింటిలో ఉండాల్సిందే. బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలంలోని పెదపులివర్రు గ్రామం ఓ మారుమూల ఉన్నప్పటికీ.. ఊరగాయ పచ్చళ్లకు పెట్టింది పేరు. తెలుగు రాష్ట్రాల్లో ఏదో ఒక మూల ఊరగాయల ప్రస్తావన వస్తే.. అందులో ముందుగా వినిపించే పేరు..పెదపులివర్రు. ఈ ఊరిలో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది మల్లిపెద్ది విజయలక్ష్మి. తొలి రోజుల్లో చిన్నపాటి ఊరగాయ పచ్చళ్ల తయారీతో.. కుటుంబానికి తోడ్పాటునందించిన విజయలక్ష్మి నేడు పది కుటుంబాలకు పైగా ఉపాధిని కల్పిస్తూ.. పచ్చళ్ల వ్యాపారంలో రాణిస్తున్నారు.. జిల్లా ఖాదీ గ్రామీణ ఉద్యోగ సంస్థ 18 ఏళ్ల క్రితం అందించిన ఆర్థిక సాయమే.. తన ఈ స్థితికి కారణమని విజయలక్ష్మి అంటారు. ఆనాడు సంస్థ ఆర్థిక సాయంతో.. పచ్చళ్ల తయారు చేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులకు, చుట్టుపక్కల గ్రామాల గృహస్తులకు ఊరగాయలను ఆమె విక్రయిస్తూ ఉండేవారు. ఈ నేపథ్యంలోనే అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మహిళలు, స్వయం సహాయక సంఘాలు, కుటీర పరిశ్రమలు తయారు చేసిన వివిధ రకాల వస్తువులు, తినుబండారాల ఎగ్జిబిషన్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయించారు. అందులో విజయలక్ష్మి పచ్చళ్ల స్టాల్ కూడా ఉంది. అక్కడకు వచ్చిన ప్రజాప్రతినిధులు, అధికారులు పచ్చళ్ల రుచి చూసి ఎంతో మధురంగా ఉన్నాయని అభినందించారు. దీంతో పాటు హైదరాబాద్ ఎర్రగడ్డ రైతు బజార్‌లో పచ్చళ్ల విక్రయాలకు ఒక స్టాల్‌ను కేటాయించారు. అప్పటి నుండి విజయలక్ష్మి పచ్చళ్ల వ్యాపారం అభివృద్ధి చెందుతూ వస్తోంది. నాటి నుండి ఈనాటి వరకు కూడా అదే క్వాలిటీ మెయింటేన్ చేస్తూ వస్తున్నారు. అన్ని పదార్థాలు సమపాళ్లలో.. సాంప్రదాయ పద్ధతిలో ఆవకాయ తయారు చేయడం జరుగుతుందని విజయలక్ష్మి చెబుతారు. ప్రతి పదార్థం నాణ్యమైనదే వినియోగించడం ద్వారా ఎక్కువ కాలం పచ్చళ్లు నిల్వ ఉండి, తాజాగా ఉంటాయని అంటున్నారు. ఆవకాయ, మాగాయి, చింతకాయ, గోంగూర, టమోటా, పండుమిర్చి, అల్లం, ఉసిరి పచ్చళ్లతో పాటు వివిధ రకాల కారం పొడులు తయారు తయారు చేస్తుంటారు. వీటిని తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు, విదేశాలకు ఎగుమతులు చేస్తున్నట్లు విజయలక్ష్మి తెలిపారు.


మామిడికాయ ముక్కలలో కారం, ఉప్పు కలుపుతున్న మల్లిపెద్ది విజయలక్ష్మి


మాగాయపచ్చడికి సిద్ధం చేసిన మామిడిముక్కలు

ట్రేడర్ల ఉచ్చులో బర్లీ రైతు!

(5వ పేజీ తరువాయి)

అమలు చేయడం లేదని రైతులు వాపోతున్నారు. ధర విషయంలో కంపెనీలు న్యాయం చేస్తాయనే ఆశ తమకు చచ్చిపోయిందని అందుకే ప్రైవేట్ ట్రేడర్స్‌కు అయినకాడికి


పర్చూరు మండలం ఉప్పుటూరులో నిల్వ ఉంచిన పొగాకు

అమ్ముకుంటు న్నామని రైతులు చెబుతున్నారు. నిజానికి ట్రేడర్స్ కొనే ఈ పొగాకు కూడా అంతిమంగా పొగాకు కంపెనీల వద్దకు చేర్చవల్సిందే. ప్రభుత్వం వైపు నుంచి కంపెనీలపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో సాధ్యమైనంత పొగాకు నిల్వలను ముందు గ్రామాల నుంచి ఖాళీ చేయించే ఎత్తుగడలో భాగంగానే పెద్ద ఎత్తున ట్రేడర్స్‌ను కంపెనీలే రంగ ప్రవేశం చేయించాయన్న ఆరోపణ కూడా రైతులు చేస్తున్నారు.

కనిపించని పర్యవేక్షణ

మరో వైపు కంపెనీలు జరిపే పొగాకు కొనుగోళ్లలో పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత వ్యవసాయశాఖతో పాటు మార్క్‌ఫెడ్‌దేనని ప్రభుత్వం తెలిపింది. ధరల అమలుతో పాటు రోజువారీ కొనుగోళ్లకు సంబంధించి నివేదికలను కూడా ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి చేరవేయాలనే ఆదేశాలను కూడా జారీ చేసింది. కానీ క్షేత్రస్థాయిలో పొగాకు కొనుగోళ్లను మానిటర్ చేసే వ్యవస్థల జాడే కరువైంది. ప్రభుత్వం ఆశించిన స్థాయిలో కంపెనీలు బర్లీ పొగాకును కంపెనీలు కొనడం లేదని నిర్ణయానికి వచ్చిన పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మంగళవారం వ్యవసాయశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. ఈ నెల రెండోవారం నుంచి మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపి పొగాకు కొనుగోళ్లను జరపడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

తీసికట్టుగానే కొనుగోళ్లు...

బాపట్ల, పల్నాడు, ప్రకాశం, గుంటూరు జిల్లాల పరిధిలో దాదాపు 5.10 లక్షల క్వింటాళ్ల పొగాకు నిల్వలు ఉన్నట్లు రెండు వారాల క్రితం ప్రభుత్వం గుర్తించింది. ఇందులో బాపట్ల జిల్లా వాటానే 3.88 క్వింటాళ్లుగా ఉంది. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మే 24న మార్టూరులో పొగాకు కంపెనీలతో నిర్వహించిన సమీక్షలో చివరి ఆకు వరకు కొనాలనే ఆదేశాలను జారీ చేశారు. ఈ పది రోజుల వ్యవధిలో జీపీఐ కంపెనీ 2,500 మెట్రిక్ టన్నుల బర్లీని రైతుల వద్ద కొనుగోలు చేయగా, ఐటీసీ 600 టన్నులను కొనుగోలు చేసింది. కార్డెల్ టుబాకోస్ 1,900 టన్నులను కొనుగోలు చేయగా, మహమ్మద్ ఎంటర్‌ప్రైజెస్ 865 టన్నులు బర్లీ పొగాకును కొనుగోలు చేసింది. దాదాపు 15 కంపెనీల జాడే క్షేత్రస్థాయిలో కనబడడం లేదు. రూ.6 వేలు, రూ.12 వేలు ధర చెల్లించాలనే ప్రభుత్వ ఆదేశాలను కంపెనీలు బేఖాతరు చేస్తూ సగటున రూ.8 వేలు చెల్లించే విధంగా రైతులతో బేరసారాలకు దిగారు. పైగా గ్రేడింగ్ పేరిట రైతులను ఇబ్బంది పెట్టవద్దనే ఆదేశాలు కూడా అమలుకు నోచుకోలేదు. ఇదే అదనుగా పెద్ద ఎత్తున ట్రేడర్స్ రంగంలోకి దిగి తీసికట్టు ధరలకు పొగాకు కొనుగోలు చేస్తూ రైతులను వంచించే కార్యక్రమానికి దిగారు.

రంగంలోకి మార్క్‌ఫెడ్

బర్లీ పొగాకు కొనుగోళ్ల విషయంలో కంపెనీల మీద వదిలేస్తే రైతులకు న్యాయం జరగదనే అభిప్రాయానికి ప్రభుత్వం వచ్చినట్లు సమాచారం. ఈ నెల రెండో వారంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపి పూర్తి స్థాయిలో కొనుగోళ్లు జరిపేలా కార్యాచరణను రూపొందిస్తోంది. దీనికి సంబంధించిన విధివిధానాలపై నేడో, రేపో మార్క్‌ఫెడ్ జిల్లా విభాగానికి ఆదేశాలు రానున్నాయి. మరో వైపు క్షేత్రస్థాయిలో ట్రేడర్స్ కదలికలపై కూడా ప్రభుత్వం దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. పదేపదే మొత్తుకున్నా పట్టించుకోకుండా అరకొర కొనుగోళ్లు జరిపి మమ అనిపిద్దామన్న కంపెనీల వైఖరిని కూడా నిశితంగా గమనిస్తోంది. ముఖ్యంగా బర్లీ సాగు చేసేలా రైతులను పెద్ద సంఖ్యలో పురిగొల్పి ఇప్పుడు ముఖం చాటేస్తున్న కంపెనీల వైఖరిని కూడా ప్రభుత్వం తీవ్రంగానే పరిగణించనున్నట్లు సమాచారం. పొగాకు కొనుగోళ్లపై కంపెనీల వైఖరిని తప్పుబడుతూ గురువారం గుంటూరులోని జీపీఐ కంపెనీ ముందు రైతు సంఘాలు నిరసన కార్యక్రమానికి పిలుపివ్వడం వంటి వన్నీ కూడా సమస్య తీవ్రతకు అద్దం పట్టేలా ఉన్నాయి.

వీసీకి రిజిస్ట్రార్.. క్లీన్‌చిట్

వీసీపై ఆరోపణలు.. రిజిస్ట్రార్ విచారణ

ఎన్జీ రంగా వర్సిటీలో వెలుగు చూస్తోన్న విచిత్రాలు

గుంటూరు సిటీ, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్(వీసీ) పెద్ద. ఆరోపణల వచ్చిన నేపథ్యంలో అటువంటి వారిపై విచారణ జరపాలంటే అంతకంటే పెద్దస్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించాలి. అయితే ఆచార్య ఎన్జీరంగా యూనివర్సిటీలో మాత్రం అలా జరగలేదు. వీసీపై ఆరోపణలు వస్తే ఆయనకంటే దిగువస్థాయి అధికారితో విచారణ జరిపించి క్లీన్‌చిట్ ఇప్పించిన వైనం తాజాగా వెలుగుచూసింది. విచారణను తూతూ మంత్రంగా ముగించిన వ్యవహారంపై వర్సిటీలోని అధికారులే పెదవి విరుస్తున్నారు. వీసీ అదుపు ఆజ్ఞలో ఉండే రిజిస్ట్రార్‌ను విచారణ అధికారిగా నియమిస్తూ వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు తీసుకున్న నిర్ణయంపై జోకులు వేసుకుంటున్నారు. ఒకప్పుడు హరిత విప్లవానికి బాటలు వేసి.. నూతన పరిశోధనలతో వ్యవసాయ రంగాన్ని కొత్త పుంతలు తొక్కించిన గుంటూరు లాం ఫాంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైసీపీ హయాంలో గాడితప్పింది. అవినీతి, అక్రమాలకు ఆనవాలుగా మారింది. దానిపై జనవరి 24న 'ఆంధ్రజ్యోతి' మెయిన్‌లో 'రంగా వర్సిటీకి అవినీతి రంగు 'అనే శీర్షికన ప్రచురితమైన కథనంపై స్పందించిన వ్యవసాయ మంత్రి కార్యాలయం విచారణకు ఆదేశించింది. దీంతో విచారణకు ఐఏఎస్ అధికా రిని నియమిస్తారని అందరూ భావించారు. కానీ వీసీపై వచ్చిన ఆరోపణలు నిజమో.. కాదో తేల్చాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్‌ను వ్యవసాయశాఖాధి కారులు ఆదేశించారు. అయితే గతంలో చేపట్టిన విచారణ బృందం సుమారు 30 మందికి ఉద్యోగోన్నతలు, కొత్తగా ఉద్యోగాలు ఇచ్చే పేరుతో నగదు వసూళ్లు, వర్సిటీ ఖాతా ల నిర్వహణ, మత ప్రచారం వంటి అంశాలన్నీ నిజమే అని తేల్చింది. అయితే వర్సిటీ రిజిస్ట్రార్ ఇచ్చిన నివేదిక లో మాత్రం అన్నీ సక్రమంగానే జరిగినట్లు వీసీకి క్లీన్‌చిట్ ఇస్తూ ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు సమాచారం.


ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం



ద్విచక్ర వాహనాల నంబర్ ప్లేట్లపై రాసిన రాతలు

ప్లేట్ ఫిరాయిస్తున్నారు..!

- కనిపించని హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు
- అస్పష్టంగా వాహన ప్లేట్లపై నంబర్లు
- నేతలు, హీరోల చిత్రాలతో హడావిడి
- పట్టించుకోని రవాణా అధికారులు

గుంటూరు(తూర్పు), జూన్ 3(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం కొంత మంది వాహనదారులు ట్రెండ్ సెట్ చేస్తున్నామనుకుంటూనే ప్రమాదాన్ని కొని తెచ్చుకుంటున్నారు. కార్లు, బైక్‌లకు నంబరు ప్లేట్లు లేకుండా ఇష్టానుసారంగా రోడ్లపై తిరుగుతున్నారు. మైనర్లు సైతం అధిక సీసీ ఉన్న బైక్‌లపై స్నేక్ రేస్ అంటూ వేగంగా దూసుకెళుతున్నారు. అనుకోని ప్రమాదం జరిగితే నష్టం ఊహకు అందడం లేదు. బైక్‌లపై ఫీట్లు ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు వారిని గుర్తించేందుకు వెహికల్ నంబరు ప్లేట్లు స్పష్టంగా ఉండాలి. ఆ బైక్‌ల నంబర్లను గుర్తించేందుకు వీలులేకుండా రకరకాల పేర్లతో ప్లేట్లపై ఇష్టారాజ్యంగా రాసేస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను గుర్తించే సమయంలో నంబర్ ప్లేట్ కీలకం. ప్రమాదాల బారిన పడినప్పుడు అస్పష్టంగా, నంబరు లేని ప్లేట్లతో.. బాధితులను గుర్తించడం అధికారులకు తలనొప్పిగా మారుతుంది.

● ఇష్టారాజ్యంగా వాహనాల నంబరు ప్లేట్లపై రాతలు

షోరూంల్లో వాహనాలను కొన్నవారు తప్పనిసరిగా 2017 నుంచి ప్రభుత్వం అందించే హైసెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలనే నిబంధన అమలులోకి వచ్చింది. కానీ, నంబరు ప్లేట్లు, నంబరు లేని లేదా చిన్నగా, గజిబిజిగా అస్పష్టంగా ఉన్న నంబర్లతో వాహనదారులు రోడ్లపై దూసుకుపోతున్నారు. కొందరు వాహనదారులు ఏకంగా సినీ హీరోలు, రాజకీయ నాయకుల ఫొటోలు ఇతరత్రా చిత్రాలతో తిరుగుతున్నారు. ఇంకొంత మంది అయితే.. ఎమ్మెల్యే, ఎంపీ, సీఎం తాలూకా, వారి కంపెనీల పేరు అంటూ నంబరు బదులు రాసుకుంటూ.. మనల్ని ఎవడ్రా ఆపేదీ.. అంటూ అధికా రులకే సవాల్ విసురుతున్నారు. అయినా సంబంధిత అధికారులు చూసీ చూడనట్లుగా వదిలేస్తున్నారు.

హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు తప్పనిసరి

సెంట్రల్ మోటార్ వెహికల్ రూల్స్ ప్రకారం వాహనాలపై రిజిస్ట్రేషన్ మార్కు ప్రదర్శించేలా అన్ని మోటారు వాహనాల ముందు, వెనుక భాగాల్లో హైసెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ (హెచ్‌ఎస్‌ఆర్పీ) రూపంలో స్పష్టంగా ఉండాలి. అవసరమైన చోట వాహనం ఎడమ చేతి వైపు ముందు గ్లాసుపై క్రోమియం ఆధారిత హోలోగ్రామ్ స్టిక్కర్ ఉండాలి. ప్రతి నంబరుకు మరో నంబరు మధ్య చిన్నపాటి గ్యాప్ ఉండాలి. తెలుపు రంగులో ప్లేటుపై నల్లని అక్షరాలు మాత్రమే ఉండాలి. కాకపోతే కొంతమంది వాహన యజమానులు ఈహెచ్‌ఎఆర్పీని వాహనానికి అమర్చడం లేదని డీలర్లు చెబుతుంటారు.

● ప్రత్యేక డ్రైవ్



వాహనాల నంబరు ప్లేట్లపై దృష్టి సారించాం. ప్రత్యేక డ్రైవ్ ద్వారా నిబంధనలు పాటించని ప్లేట్లను అక్కడికక్కడే తొలగిస్తాం. నంబరు ప్లేటుపై.. ఇష్టానుసారం పిచ్చి రాతలు రాస్తే రూ.2 వేలు వరకు జరిమానా విధిస్తాం. అవసరమైతే వాహనాన్ని కూడా జప్తు చేస్తాం.

-ఆర్టీవో, సత్యనారాయణ వరప్రసాద్, గుంటూరు



ఆధార్ నవీకరణకు అగచాట్లు!

(5వ పేజీ తరువాయి)

మూసి వేశారు. వేలాది మంది చిన్నారుల ఆధార్ నవీకరించాల్సి ఉంది.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు

రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ తరుణంలో ఆధార్ నవీకరణ లబ్ధిదారులకు చుక్కలు చూపిస్తోంది. వేలిముద్రలు, చిరునామా, వ్యక్తిగత చిత్రం, మొబైల్ నంబరు, ఇతర దోషాల సవరణకు ప్రైవేట్ ఆధార్ కేంద్రాల వద్ద తీవ్ర ఇక్కట్లు ప డుతున్నారు. కొత్తగా పెళ్లి అయినవారు కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఆధార్‌లో చిరునామా మార్చుకోవాలి.

పిల్లల ఆధార్ నవీకరణ తప్పనిసరి..

పిల్లలకు ఆధార్ నవీకరణ తప్పనిసరి. ఆధార్ తీసుకున్న 15 ఏళ్లలోపు వారి వేలి ముద్రలను నవీకరించుకోవాలి. 16 నుంచి 18 ఏళ్ల మధ్యలో వేలి ముద్రలు, కనుపాపల పునర్స్వీరణ తప్పనిసరి. ఇలా చేసుకుంటేనే విద్యార్థులకు వివిధ పరీక్షలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయి. తగిన ధ్రువ పత్రాలను అప్‌లోడ్ చేస్తేనే నవీకరణ ప్రక్రియ సజావుగా సాగుతుంది. గతంలో సబంధిత పత్రాల నమోదు కాకపోవడం ఇతర సాంకేతిక కారణాలతో చాలా వరకు తిరస్కరణకు గురయ్యాయి.

నవీకరణకు అధిక వసూళ్లు..

గతంలో ఆధార్ నవీకరణ కోసం ప్రభుత్వం ప్రత్యేక శిబిరాలను నిర్వహించింది. ఇటు వంటి పరిస్థితి ప్రస్తుతం లేదు. దీంతో ఆధార్‌లో మార్పులు చేసేందుకు కొన్ని ప్రైవేటు కేంద్రాల్లో రూ.500 నుంచి రూ.700 వరకు వసూలు చేస్తున్నట్లు లబ్ధిదారులు చెబుతున్నారు. వీటిపై అధికారులు పర్యవేక్షణలేదు. ఇప్పటికైనా అధికారులు ఆధార్ నవీకరణ కోసం ప్రత్యేక శిబిరాలను నిర్వహించాలని బాధితులు కోరుతున్నారు. నవీకరణ కాకపోతే పథకాలను కోల్పోతామన్న ఆందోళన సర్వాత్రా నెలకొంది.

❖ ఎన్టీఆర్ జిల్లా
ముక్త్యాల- పల్నాడు జిల్లా మాదిపాడు మధ్య నిర్మాణం
❖ రూ.60.54 కోట్ల వ్యయంతో నెల రోజుల కిందట పనులు ప్రారంభం
❖ 13 పిల్లర్లతో 14.8 మీటర్ల వెడల్పుతో నిర్మాణం కానున్న బ్రిడ్జి

కృష్ణానదిపై.. బ్రిడ్జి!

(ఆంధ్రజ్యోతి, జగ్గయ్యపేట రూరల్): పవిత్ర కృష్ణానది ఉత్తర వాహిని క్షేత్రం ముక్త్యాల నుంచి కృష్ణానదిపై పల్నాడు జిల్లా మాదిపాడు వరకు కృష్ణాబ్రిడ్జి నిర్మాణ పనులు నెల రోజుల కిందట ప్రారంభమయ్యాయి. రూ.60.54 కోట్ల వ్యయంతో నిర్మించే ఈ వంతెనతో ముక్త్యాల ముఖచిత్రం మారనుంది. ఈ బ్రిడ్జి భవిష్యత్తులో పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా ముక్త్యాలకు మణిహారం కానుంది. పల్నాడు జిల్లా వైపు ఇప్పటికే రెండు పిల్లర్ల నిర్మాణం జరుగుతుండగా మూడవ పిల్లర్‌కు బేస్‌మెంట్ సిద్ధం చేస్తున్నారు. మొత్తం 13 పిల్లర్లతో 14.8 మీటర్ల వెడల్పుతో బ్రిడ్జి నిర్మిస్తున్నారు. పల్నాడు జిల్లాలో 6.5 మీటర్లు, ఎన్టీఆర్ జిల్లాలో రెండు కిలోమీటర్ల మేర అప్రోచ్ రోడ్లు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో ఏర్పాటు చేసే అప్రోచ్ రోడ్డును జగ్గయ్యపేట-ముక్త్యాల రోడ్డుకు అనుసంధానం చేస్తున్నారు. 18 నెలల్లో పూర్తి చేసేందుకు కాంట్రాక్టు సంస్థ అన్ని హంగులతో రంగంలోకి దిగింది. వర్షాకాలం ముందుగా రావటం వల్ల పనులకు ప్రతిబంధకం కావచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం నదిలో 15 మీటర్ల లోతులో నీరు ఉందని అంచనా వేస్తున్నారు. పల్నాడు జిల్లా వైపు పూర్తైతే ఎగువ నుంచి వచ్చే నీరు ఆ వైపునకు మళ్లించి పిల్లర్‌లు నిర్మించాల్సి ఉంది.

దశాబ్దాల క్రితమే ప్రతిపాదన

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల మధ్య దశాబ్దాల క్రితం వంతెన నిర్మించాలని ముక్త్యాల రాజా ప్రసాద్ ప్రతిపాదనలు పంపినా కార్యరూపం దాల్చలేదు. నది వెడల్పు ఎక్కువగా, లోతుగా ఉండటంతో అప్పటి పరిస్థితుల దృష్ట్యా అంత ధనం వెచ్చించి నిర్మించాల్సిన అవసరం లేదని భావించిన ప్రభుత్వం ప్రతిపాదనలను పక్కన పెట్టింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు చేసి, నిర్మాణానికి శంకుస్థాపన చేసింది. నిర్మాణ పనులు ప్రారంభించకముందే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో ఏడాది తర్వాత మరలా నిర్మాణానికి ప్రభుత్వం అనుమతు లివ్వటంతో పనులు ప్రారంభమయ్యాయి. రాష్ట్రానికి గేట్ వేగా ఉన్న ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం పలు ప్రతిపాదనలు చేస్తున్న నేపథ్యంలో ముక్త్యాల వద్ద బ్రిడ్జి నిర్మాణానికి నోచుకుంది. తెలంగాణ, ఆంధ్ర నుంచి తమిళనాడుతో పాటు తిరుపతి వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు దగ్గర మార్గంగా మారనుంది. ఇప్పటికే ముక్త్యాల కృష్ణానది ఉత్తర వాహిని క్షేత్రంగా పలు ఆలయాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో సిమెంట్ కర్మాగారాలున్నాయి. దీంతో ముక్త్యాలకు భవిష్యత్‌లో ఈ వంతెన మణిహారంగా మారుతుందని భావిస్తున్నారు.


పల్నాడు జిల్లా వైపు నిర్మిస్తున్న పిల్లర్

ప్రయాసగా మారిన ఫాం పాండ్ల నిర్మాణం

అవగాహన లేక నిరాకరిస్తున్న రైతులు
లక్ష్యసాధనలో చీమకుర్తి మండలం వెనుకబాటు
రాష్ట్ర అధికారి ఆగ్రహం వ్యక్తం చేసినా ముందుకు కదలని అధికారులు

చీమకుర్తి, జూన్ 3(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ఉదాత్త ఆశయంతో తలపెట్టిన ఫాం పాండ్ల నిర్మాణపనులు చీమకుర్తి మండలంలో మందకొడిగా సాగుతున్నాయి. రైతుల్లో అవగాహన లేమి, వారికి అవగాహన కల్పించటంలో అధికారుల వైఫల్యం వెరసి లక్ష్యసాధనలో వెనుకబాటుతనం వెంటాడుతోంది. రాష్ట్ర స్థాయి అధికారి ప్రత్యేకంగా మండలాన్ని విజిట్ చేసి పొలాల్లో నీటి కుంటల నిర్మాణం నత్తనడకన సాగుతుండటంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా పరిస్థితిలో మార్పు రాకపోవటం గమనార్హం.

చీమకుర్తి మండలానికి 314 ఫారం పాండ్లను మంజూరయ్యాయి. వాటిల్లో ఇప్పటివరకు కేవలం 36 మాత్రమే పూర్తయ్యాయి. మరో 61 నిర్మాణదశలో ఉన్నాయి. మిగతా వాటి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. వాటిని నిర్ణీత కాలంలోపు పూర్తిచేయటం దుర్లభంగా మారింది. నిర్మాణాలలో వెనుకబాటుతనానికి ప్రధాన కారణం రైతులు నిరాసక్తత ప్రదర్శించటమే కనిపిస్తోంది. ఐదెకరాలలోపు పొలం ఉన్న రైతుల పొలాల్లో మాత్రమే కుంటల నిర్మాణం చేపట్టాలని నిబంధన ఉండటం, తమకున్న కొద్దిపాటి పొలంలో కుంటలు నిర్మిస్తే ఎలా అంటూ వారు వెనకడుగు వేస్తున్నారు. రైతుల ఇష్టం లేకుండా నిర్మాణం చేపట్టలేని పరిస్థితి. ఫాం పాండ్స్ నిర్మాణం వలన కలిగే ప్రయోజనాలతో పోలిస్తే పంట సాగు విస్తీర్ణం తగ్గినా నష్టం లేదన్న విషయాన్ని రైతులకు కూలంకుషంగా అవగాహన కల్పించి నిర్మాణాల లక్ష్యసాధన వైపు అధికారులు అడుగులు వేయాల్సి ఉంది.

మండలంలోని బూదవాడ తదితర ప్రాంతాల్లో కొంతమేర తవ్వకాలు చేశాక రాయి తగిలి నిర్దేశించిన లోతు కూలీలు తవ్వలేకపోతుండలేకపోవటం కూడా సమస్యగా మారింది. దీంతో నిర్మాణాలను మధ్యలోనే నిలిపివేయాల్సి వచ్చింది. ఉపాధి కూలీలు కూడా కుంటల తవ్వకాలకు పెద్దగా ఆసక్తి చూపకపోవటం కూడా మరో కారణం. ఇటీవల రాష్ట్ర చీఫ్ క్వాలిటీ కంట్రోల్ అధికారి గోపీనాథ్, డ్వామా పీడీ, ఏపీడీ, మండల అధికారులతో కలిసి మండలంలోని మంచికలపాడు, మువ్వావారి పాలెం గ్రామాల్లో ఫారం పాండ్ల నిర్మాణాలను పరిశీలించారు. లక్ష్యసాధనలో బాగా వెనుకబడి ఉండటంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో నిర్ణీత సమయంలో లక్ష్యం విధించిన నిర్మాణాలను పూర్తి చేయటానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిస్థితుల్లో కుంటల నిర్మాణాల్లో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి లక్ష్యసాధనవైపు అడుగులు వేగంగా వేయాల్సిన అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. పూర్తిస్థాయిలో కార్యాచరణ రూపొందించి, గ్రామాల్లో రైతులకు నచ్చచెప్పి, కుంటల వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించి నిర్మాణాలను సకాలంలో పూర్తిచేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.


బూదవాడలో అర్ధంతరంగా నిలిచిన ఫాం ఫాండ్


పరిశీలిస్తున్న అధికారులు(ఫైల్)

అవరోధాలను అధిగమిస్తున్నాం
రాఘవ, ఏపీవో, చీమకుర్తి

మండలంలో ఫాం పాండ్ల నిర్మాణంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయటంలో ఎదురవుతున్న అవరోధాలను అధిగమించే ప్రయత్నం చేస్తున్నాం. చాలా గ్రామాల్లో రాయి పడి తవ్వకాలు ముందుకుపోక అర్ధంతరంగా నిలిచిపోతున్నాయి. ఉన్నతాధికారుల మార్గ నిర్దేశకత్వంలో నిర్మాణాలను పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటాం.

వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

కొత్తపట్నం, జూన్ 3(ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన ఈతముక్కల సూరారెడ్డిపాలెం రహదారిలో మంగళవారం జరిగింది. ఈతముక్కల నుంచి సంకువానిగుంట వైపు రోడ్డు పక్కనే నడిచివెళుతున్న గుర్తుతెలియని వెనుకనుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం పేరంటాళ్ల కుంట సమీపంలో ఢీ కొట్టింది. దీంతో రోడ్డు పక్కనే పడిపోయి ప్రాణపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని స్థానికులు గుర్తించి 108 వాహనం ద్వారా ఒంగోలులోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ క్షతగాత్రుడు మృతిచెందాడు. మృతుని వివరాలు కూడా తెలియలేదు. కొత్తపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధులు, దివ్యాంగుల ఇళ్ల వద్దకే రేషన్ సరుకులు

● జేసీ గోపాలకృష్ణ


రేషన్ సరుకులను డోర్ డెలివరీ చేస్తున్న జేసీ గోపాలకృష్ణ

ఒంగోలు కలెక్టరేట్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులో వృద్ధులు, దివ్యాంగులకు రేషన్‌షాపుల ద్వారా ఉచితంగా బియ్యం, చెక్కరను జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ డోర్ డెలివరీ చేశారు. మంగళవారం రాత్రి ఒంగోలులోని 32 రేషన్‌షాపు పరిధిలోని వృద్ధులు, దివ్యాంగులకు రేషన్‌షాపు ద్వారా వారి ఇంటికి చేర్చారు. ప్రభుత్వం ఈనెల నుంచి రేషన్‌షాపుల ద్వారా రేషన్‌సరుకుల పంపిణీని పునఃప్రారంభించింది. ఈనేపథ్యంలో 65 ఏళ్ళు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు డీలర్లు వారి నివాసాలకే వెళ్ళి సరుకులు ఇవ్వాలని ఆదేశించడంతో తదనుగుణంగా జేసీ గోపాలకృష్ణ చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో డీఎస్‌వో పద్మశ్రీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

అతి వేగం, రాంగ్‌రూటే ప్రమాదానికి కారణం

స్వావర్తుపురం మృతుల ఘటనపై జిల్లా రోడ్డు భద్రతా కమిటీ పరిశీలన


ప్రమాదం జరిగిన తీరును పరిశీలిస్తున్న అధికారులు

కొమరోలు, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : అతివేగం, రాంగ్‌రూటే ప్రమాదానికి కారణమై ఉండవచ్చని జిల్లా స్థాయి రోడ్డు సేఫ్టీ అధికారులు గుర్తించారు. మండలంలోని తాటిచర్ల మోటులో గత నెల 23న జరిగిన కారు - లారీ ప్రమాదం జరిగిన ఘటన ప్రదేశాన్ని మంగళవారం జిల్లా స్థాయి రోడ్డు భద్రతా కమిటీ అధికారులు పరిశీలించారు. మండలంలోని తాటిచర్ల మోటులో గత నెల 23న జరిగిన కారు-లారీ ప్రమాదంలో బాపట్ల జిల్లా స్వావర్తుపురానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మృతి చెందగా, ఇద్దరు చిన్నారులు గాయపడ్డారు. దీనిని సుమోటోగా తీసుకుని ఘటనపై విచారణ కమిటీ వేసి ఈనెల 30లోపు నివేదిక పంపాలని సుప్రీంకోర్టు రోడ్డు సేఫ్టీ విభాగం సెక్రటరీ సంజయ్ మిట్టల్‌ను ఆదేశించింది. ఈమేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా రోడ్డు ట్రాన్స్‌పోర్టు అధికారి సుశీల, ఎన్‌హెచ్ ప్రాజెక్టు డైరెక్టర్ పర్వతేశం, మార్కాపురం మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు, గిద్దలూరు సీఐ రామకోటయ్య, కొమరోలు ఎస్సై నాగరాజు, ఆర్‌అండ్‌బీ ఏఈ సుధాకర్ అధికారులు కలసి విచారణ చేపట్టారు. ప్రమాద తీరుతెన్నులను గుర్తించారు. అతివేగం, రాంగ్‌రూటులో ప్రయాణించడం, నిద్రమత్తులో ఉండడం వంటివి ప్రమాదానికి కారణంగా భావిస్తున్నారు. నివేదికను ప్రభుత్వానికి పంపనున్నామని తెలిపారు.

శవ, కుల రాజకీయాల్లో జగన్‌రెడ్డి దిట్ట

● బాబాయ్ మృతిపై రెండు మాటలు చెప్పు ● డోర్ డెలివరీలు, సజీవ దహనాలపై పరామర్శలు ఏమయ్యాయి జగన్ ?

జగన్ ప్రభుత్వంలో ఘోర హత్యలపై ఎందుకు నోరు మెదపలేదు ?
తెనాలి పర్యటనపై లిడ్ క్యాప్ చైర్మన్ మాణిక్యరావు ఆగ్రహం


జగన్‌పై విరుచుకుపడిన లిడ్‌క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు

చీరాల, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : 'జగన్‌రెడ్డి అధికారంలోకి రావాలంటే తండ్రి మరణించాలి. బంధువులను తృప్తి పరచాలంటే బాబాయ్ చావాలి. అదృష్టవంతులు కాబట్టే తల్లి, చెల్లి దూరంగా ఉండి బతికి బట్టకట్టారు. లేకుంటే వారికీ ఎప్పుడో ఫోరీ కట్టేవాడు' అని ఆంధ్రప్రదేశ్ లిడ్‌క్యాప్ చైర్మన్ పిల్లి మాణ్యికరావు తెనాలిలో జగన్ పర్యటనపై విమర్శలు గుప్పించారు. వైసీపీ హయాంలో బాపట్ల జిల్లా చెరుకుపల్లిలో అక్కను వేధిస్తున్న ఆకతాయిలను తమ్ముడు నిలదీస్తే దుర్మార్గులు బాలుడిని సజీవ దహనం చేసిన విషయం గుర్తు చేశారు. అలాగే అప్పటి ఆ పార్టీ ఎమ్మెల్సీ ఒక దళిత వ్యక్తిని క్రూరంగా చంపి డోర్ డెలివరీ చేస్తే జగన్ నోరు మెదపలేదన్నారు. రాజమండ్రిలో యువతిని పదిరోజులు అత్యాచారం చేసి పోలీస్‌స్టేషన్ ముందే వదిలేస్తే అప్పుడు జగన్ నోరు మూగబోయిందని ఆగ్రహించారు. కృష్ణానదిని వీక్షించేందుకు వచ్చిన నూతన వధువును భర్త ముందే రేప్ చేస్తే రాష్ట్రం నివ్వెర పోయిందన్నారు. కానీ జగన్ ప్యాలెస్ నుంచి బయటకు రాలేదని వివరించారు. డాక్టర్ సుధాకర్‌ను చిత్రహింసలు చేసి చావుకు కారణమయ్యారని మాట్లాడారు. చంద్రయ్యను ఘోరంగా హత్య చేస్తే జగన్ ఎందుకు మాట్లాడలేదని అన్నారు. పలు కేసుల్లో ఉండి, గంజాయి మత్తులో ప్రజలను భయభ్రాంతులుగా చేస్తున్న నేరగాళ్లకు పోలీసులు భయం కలిగించేందుకు బుద్ధి చెబితే జగన్ కొత్త నాటకానికి తెరలేపి, కులం కార్డు బయటకు తీస్తున్నట్లు విమర్శించారు. గత ప్రభుత్వం హయాంలో జరిగిన దళిత, గిరిజన చావులకు సమాధానం చెప్పు జగన్ అంటూ ఆగ్రహించారు. జగన్ పరామర్శించిన వేము నవీన్ అలియాస్ కిల్లర్ 9 కేసులు, చేబ్రోలు జాన్ విక్టర్‌పై 6 కేసులు, దోమ రాకేష్‌పై 7 కేసులు ఉన్నట్లు చెప్పారు. వీరి వలన అమాయక ప్రజలు భీతిల్లుతున్నట్లు చెప్పారు. ఇంతటి సంఘసంస్కర్తలను పరామర్శించిన చరిత్ర జగన్‌కే సాధ్యమని ఎద్దేవ చేశారు. జీర్ణించుకోవడానికి ఆహారం తినాలి గానీ, రక్తపు ముద్దలు కాదని, ఇవి జగన్‌కే సాధ్యమని లిడ్ క్యాప్ చైర్మన్ మాణిక్యరావు ఆగ్రహజ్వాలలు గుప్పించారు.

పొగాకు రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

ప్రిన్సిపల్ సెక్రటరీతో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి గొట్టిపాటి
ఎట్టకేలకు ఫలించిన ఎమ్మెల్యే ఏలూరి కృషి
నల్లబర్లీ పొగాకు కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్
జూన్ రెండో వారంలో కొనుగోలు ప్రారంభం


వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీతో మాట్లాడుతున్న ఏలూరి

పర్చూరు, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : నల్లబర్లీ పొగాకు రైతుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలించాయి. జూన్ రెండో వారం నుంచి నల్లబర్లీ పొగాకు కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. మార్కెఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంగళవారం వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్‌తో ఎమ్మెల్యే ఏలూరి భేటీ అయ్యారు. పొగాకు సమస్య తీవ్రతరంగా ఉందని తక్షణమే సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదే అంశంపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రిన్సిపల్ సెక్రటరీతో ఫోన్‌లో మాట్లాడారు. పొగాకు కొనుగోలుకు శ్రీకారం చుట్టాలని కోరారు. రేపు క్యాబినేట్‌లో సైతం పొగాకు కొనుగోలుపై చర్చిస్తామన్నారు. దీనికి స్పందించిన ప్రభుత్వం జూన్ రెండో వారంలో కొనుగోలు చేసేవిధంగా రంగం సిద్ధం చేసింది. అందులో భాగంగా మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సుముఖత చూపింది. ఇప్పటికే రాష్ట్ర మార్కెటింగ్ శాఖ క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక అందించామన్నారు. పర్చూరు, మార్టూరు, ఇంకొల్లు మార్కెట్ యార్డులలో మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.

గోడౌన్‌లను పరిశీలించిన మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ


వివరాలు తెలుసుకుంటున్న మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ

పర్చూరు, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : నల్లబర్లీ పొగాకు పండించిన పంటను కంపెనీలు కొనుగోలు జరగక రైతులు తీవ్రఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించింది. రైతులను ఆదుకోవాలన్న సంకల్పంతో అడుగులు వేస్తోంది. అందులో భాగంగా మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పొగాకును కొనుగోలు చేయాలని అందుకు సంబంధించి గొడౌన్‌లను పరిశీలించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం పర్చూరులోని వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లోని గోడౌన్లను బాపట్ల జిల్లా డీఎం కె. కరుణశ్రీ అధికారులతో కలిసి పరిశీలించారు. గౌడోన్‌లోని వసతులు, ఇన్‌ఫ్రాస్టక్చర్, సిబ్బంది, సామర్థ్యం తదితర అంశాలను స్థానిక ఏఎంసీ ప్రత్యేక కార్యదర్శి దేవరకొండ తిరుపతిరాయుడును అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయి నివేదికను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు డీఎం తెలిపారు. కార్యక్రమంలో ఏడీఏ ఎస్.మోహనరావు, ఏవో రామమ్మోహన్‌రెడ్డి, అసిస్టెంట్ కార్యదర్శి ప్రసాద్, స్థానిక రైతులు కొల్లా శ్రీనివాసరావు, పోట్రు శోభన్, అడ్డగడ్డ వెంకటేశ్వర్లు, అడ్డగడ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ స్టేట్ ర్యాంకర్‌కు ఎన్టీఆర్ ట్రస్ట్ సాయం

కంభం, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : 2025 మార్చి ఇంటర్ ఫలితాల్లో హెచ్‌ఈసీ గ్రూపులో 980/1000 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన కంభం ప్రభుత్వ కళాశాల విద్యార్థిని తమ్మినేని చాతుర్య రాష్ట్ర షైనింగ్ స్టార్ అవార్డు పొందిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 15న జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో మంత్రి నారా లోకేష్ తమ్మినేని చాతుర్య ప్రతిభను, కుటుంబ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆమె అభ్యర్థన మేరకు చాతుర్య లక్ష్యాన్ని అధిగమించేందుకు వీలుగా సివిల్ సర్వీస్‌తో కూడిన డిగ్రీ విద్యను ఉచితంగా అభ్యసించేందుకు ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్ గండిపేట ఎన్టీఆర్ జూనియర్, డిగ్రీ కళాశాలలో చదువుకునేందుకు అవకాశం కలిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సైమన్ విక్టర్‌కు సమాచారం అందింది. మానవ వనరుల శాఖ మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన ఉత్తర్వులను చాతుర్యకు మంగళవారం జిల్లా ఆర్‌ఐవో సైమన్‌విక్టర్ అందించి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుడు తిరుమలయ్య, శిరీష కుమారి, శివలక్ష్మమ్మ, ప్రసన్న పాల్గొన్నారు.


చాతుర్యకు ఉత్తర్వులను అందజేస్తున్న ప్రిన్సిపాల్ సైమన్ విక్టర్

అవీఇవీ

ఆధార్ నవీకరణకు అగచాట్లు!

(5వ పేజీ తరువాయి)

మూసి వేశారు. వేలాది మంది చిన్నారుల ఆధార్ నవీకరించాల్సి ఉంది.

ప్రభుత్వం సంక్షేమ పథకాలు

రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ తరుణంలో ఆధార్ నవీకరణ లబ్ధిదారులకు చుక్కలు చూపిస్తోంది. వేలిముద్రలు, చిరునామా, వ్యక్తిగత చిత్రం, మొబైల్ నంబరు, ఇతర దోషాల సవరణకు సంబంధిత ప్రైవేట్ ఆధార్ కేంద్రాల వద్ద తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. కొత్తగా పెళ్లి అయినవారు కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునేం దుకు ఆధార్‌లో చిరునామా మార్చుకోవాలి.

పిల్లలకు నవీకరణ తప్పనిసరి..

పిల్లలకు ఆధార్ నవీకరణ తప్పనిసరి. ఆధార్ తీసుకున్న 15 ఏళ్లలోపు వారి వేలి ముద్రలను నవీకరించుకోవాలి. 16 నుంచి 18 ఏళ్ల మధ్యలో వేలి ముద్రలు, కనుపాపల పునర్స్వీరణ తప్పనిసరి. ఇలా చేసుకుంటేనే విద్యార్థులకు వివిధ పరీక్షలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయి. తగిన ధ్రువ పత్రాలను అప్‌లోడ్ చేస్తేనే నవీకరణ ప్రక్రియ సజావుగా సాగుతుంది. గతంలో సబంధిత పత్రాల నమోదు కాకపోవడం ఇతర సాంకేతిక కారణాలతో చాలా వరకు తిరస్కరణకు గురయ్యాయి.

నవీకరణకు అధిక వసూళ్లు..

గతంలో ఆధార్ నవీకరణ కోసం ప్రభుత్వం ప్రత్యేక శిబిరాలను నిర్వహించింది. ఇటువంటి పరిస్థితి ప్రస్తుతం లేదు. దీంతో ఆధార్‌లో మార్పులు చేసేందుకు కొన్ని ప్రైవేటు కేంద్రాల్లో రూ.500 నుంచి రూ.700 వరకు వసూలు చేస్తున్నట్లు లబ్ధిదారులు చెబుతున్నారు. వీటిపై అధికారులు పర్యవేక్షణలేదు. ఇప్పటికైనా అధికారులు ఆధార్ నవీకరణ కోసం ప్రత్యేక శిబిరాలను నిర్వహించాలని బాధితులు కోరతున్నారు. నవీకరణ కాకపోతే పథకాలను కోల్పోతామన్న అందోళన సర్వాత్రా నెలకొంది.

ట్రేడర్ల ఉచ్చులో బర్లీ రైతు!

(5వ పేజీ తరువాయి)


ఉప్పుటూరులో నిల్వ ఉంచిన పొగాకు

అమలు చేయడం లేదని రైతులు వాపోతున్నారు. ధర విషయంలో కంపెనీలు న్యాయం చేస్తాయనే ఆశ తమకు చచ్చిపోయిందని అందుకే ప్రైవేట్ ట్రేడర్స్‌కు అయినకాడికి అమ్ముకుంటున్నామని రైతులు చెబుతున్నారు. నిజానికి ట్రేడర్స్ కొనే ఈ పొగాకు కూడా అంతిమంగా పొగాకు కంపెనీల వద్దకు చేర్చవల్సిందే. ప్రభుత్వం వైపు నుంచి కంపెనీలపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో సాధ్యమైనంత పొగాకు నిల్వలను ముందు గ్రామాల నుంచి ఖాళీ చేయించే ఎత్తుగడలో భాగంగానే పెద్ద ఎత్తున ట్రేడర్స్‌ను కంపెనీలే రంగ ప్రవేశం చేయించాయన్న ఆరోపణ కూడా రైతులు చేస్తున్నారు.

కనిపించని పర్యవేక్షణ

మరో వైపు కంపెనీలు జరిపే పొగాకు కొనుగోళ్లలో పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత వ్యవసాయశాఖతో పాటు మార్క్‌ఫెడ్‌దేనని ప్రభుత్వం తెలిపింది. ధరల అమలుతో పాటు రోజువారీ కొనుగోళ్లకు సంబంధించి నివేదికలను కూడా ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి చేరవేయాలనే ఆదేశాలను కూడా జారీ చేసింది. కానీ క్షేత్రస్థాయిలో పొగాకు కొనుగోళ్లను మానిటర్ చేసే వ్యవస్థల జాడే కరువైంది. ప్రభుత్వం ఆశించిన స్థాయిలో కంపెనీలు బర్లీ పొగాకును కంపెనీలు కొనడం లేదని నిర్ణయానికి వచ్చిన పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మంగళవారం వ్యవసాయశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. ఈ నెల రెండోవారం నుంచి మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపి పొగాకు కొనుగోళ్లను జరపడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

తీసికట్టుగానే కొనుగోళ్లు...

బాపట్ల, పల్నాడు, ప్రకాశం, గుంటూరు జిల్లాల పరిధిలో దాదాపు 5.10 లక్షల క్వింటాళ్ల పొగాకు నిల్వలు ఉన్నట్లు రెండు వారాల క్రితం ప్రభుత్వం గుర్తించింది. ఇందులో బాపట్ల జిల్లా వాటానే 3.88 క్వింటాళ్లుగా ఉంది. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మే 24న మార్టూరులో పొగాకు కంపెనీలతో నిర్వహించిన సమీక్షలో చివరి ఆకు వరకు కొనాలనే ఆదేశాలను జారీ చేశారు. ఈ పది రోజుల వ్యవధిలో జీపీఐ కంపెనీ 2,500 మెట్రిక్ టన్నుల బర్లీని రైతుల వద్ద కొనుగోలు చేయగా, ఐటీసీ 600 టన్నులను కొనుగోలు చేసింది. కార్డెల్ టుబాకోస్ 1,900 టన్నులను కొనుగోలు చేయగా, మహమ్మద్ ఎంటర్‌ప్రైజెస్ 865 టన్నులు బర్లీ పొగాకును కొనుగోలు చేసింది. దాదాపు 15 కంపెనీల జాడే క్షేత్రస్థాయిలో కనబడడం లేదు. రూ.6 వేలు, రూ.12 వేలు ధర చెల్లించాలనే ప్రభుత్వ ఆదేశాలను కంపెనీలు బేఖాతరు చేస్తూ సగటున రూ.8 వేలు చెల్లించే విధంగా రైతులతో బేరసారాలకు దిగారు. పైగా గ్రేడింగ్ పేరిట రైతులను ఇబ్బంది పెట్టవద్దనే ఆదేశాలు కూడా అమలుకు నోచుకోలేదు. ఇదే అదనుగా పెద్ద ఎత్తున ట్రేడర్స్ రంగంలోకి దిగి తీసికట్టు ధరలకు పొగాకు కొనుగోలు చేస్తూ రైతులను వంచించే కార్యక్రమానికి దిగారు.

రంగంలోకి మార్క్‌ఫెడ్

బర్లీ పొగాకు కొనుగోళ్ల విషయంలో కంపెనీల మీద వదిలేస్తే రైతులకు న్యాయం జరగదనే అభిప్రాయానికి ప్రభుత్వం వచ్చినట్లు సమాచారం. ఈ నెల రెండో వారంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపి పూర్తి స్థాయిలో కొనుగోళ్లు జరిపేలా కార్యాచరణను రూపొందిస్తోంది. దీనికి సంబంధించిన విధివిధానాలపై నేడో, రేపో మార్క్‌ఫెడ్ జిల్లా విభాగానికి ఆదేశాలు రానున్నాయి. మరో వైపు క్షేత్రస్థాయిలో ట్రేడర్స్ కదలికలపై కూడా ప్రభుత్వం దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. పదేపదే మొత్తుకున్నా పట్టించుకోకుండా అరకొర కొనుగోళ్లు జరిపి మమ అనిపిద్దామన్న కంపెనీల వైఖరిని కూడా నిశితంగా గమనిస్తోంది. ముఖ్యంగా బర్లీ సాగు చేసేలా రైతులను పెద్ద సంఖ్యలో పురిగొల్పి ఇప్పుడు ముఖం చాటేస్తున్న కంపెనీల వైఖరిని కూడా ప్రభుత్వం తీవ్రంగానే పరిగణించనున్నట్లు సమాచారం. పొగాకు కొనుగోళ్లపై కంపెనీల వైఖరిని తప్పుబడుతూ గురువారం గుంటూరులోని జీపీఐ కంపెనీ ముందు రైతు సంఘాలు నిరసన కార్యక్రమానికి పిలుపివ్వడం వంటి వన్నీ కూడా సమస్య తీవ్రతకు అద్దం పట్టేలా ఉన్నాయి

80 బస్తాల మొక్కజొన్నలు చోరీ


మొక్కజొన్నలు చోరీ జరిగిన ప్రదేశం

బల్లికురవ, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొమ్మినేనివారిపాలెంలో కల్లంలో ఉంచిన 80 బస్తాల మొక్కజొన్నలను గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి చోరీ చేశారు. గ్రామానికి చెందిన లావు వేణు అనే రైతు తన పొలంలో పండించిన మొక్కజొన్నల్లో నెమ్ము శాతం తగ్గించేందుకు గ్రామానికి తూర్పు వైపున ఆటస్థలంలో ఉంచారు. ఇది గమనించిన దొంగలు రాత్రి సమయంలో కల్లంలో ఉంచిన సుమారు 80 బస్తాల మొక్క జోన్నలను అపహరించుకు వెళ్లారు. మంగళవారం ఉదయం కల్లం వద్దకు వెళ్లగా మొక్కజొన్నలు లేక పోవడంతో చోరీ జరిగిన విషయం గుర్తించి లబోదిబోమంటు గ్రామంలోని రైతులకు విషయం చెప్పి అనంతరం బల్లికురవ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చోరీ అయిన మొక్కజొన్నల విలువ రూ.90 వేల వరకు ఉంటుందని బాధిత రైతు తెలిపారు.

అవీ..ఇవీ..

మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

• యువతకు సీఐ సుబ్బారావు సూచన



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐ సుబ్బారావు

అద్దంకిటౌన్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): యువత మత్తుపదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దు అని అద్దంకి పట్టణ సీఐ సుబ్బారావు సూచించారు. మంగళవారం అద్దంకిలోని బంగ్లారోడ్డులో బాపట్లకు చెందిన ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో మత్తుపదార్థాల వినియోగం, వాటి వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐ సుబ్బారాజు హజరై మత్తుపదార్థాలకు యువత బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. యువత తల్లిదండ్రులు వారి పిల్లల ప్రవర్తనలను గమనిస్తూ దురలవాట్లకు బానిసలు కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఈగల్ క్లబ్ ప్రతినిధులు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్‌పై అవగాహన కల్పించండి

అద్దంకిటౌన్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): ఆరోగ్య కార్యకర్తలు అందరు క్షేత్ర స్థాయిలో ఫ్లోరోసిస్‌పై అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని ఫ్లోరోసిస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనీల్‌కుమార్ సూచించారు. మంగళవారం అద్దంకి పట్టణంలోని కాకానిపాలెం, గాజులపాలెం యూపీహెచ్‌పీలో జరిగిన ఆశాడే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫ్లోరోసిస్ లక్షణాలు, వాటి వలన వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎముకలలో సంభవించే వ్యాధుల గురించి అ వగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ గొట్టిపాటి జయసింహ, డాక్టర్ యం.హేమమాధురి, ఏఎన్ఎంలు, ఆశాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యోగాతో ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం



యోగా కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

పంగులూరు, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చని పంచాయతీ కార్యదర్శి కల్యాణి అన్నారు. మండలంలోని చందలూరు సచివాలయం వద్ద గ్రామ పంచాయతీలో నిర్వహించిన యోగా కార్యక్రమం లో స్థానిక ప్రజా ప్రతి నిధులు, ప్రభుత్వ సిబ్బం ది పాల్గొని యోగాభ్యాసనం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంట్యాల కృష్ణారావు, టీడీపీ నాయకులు మురకొండ సుబ్బారావు, అంగన్ వాడీలు, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



తాము గీసిన చిత్రాలను చూపుతున్న బాలబాలికలు

చినగంజాం, జూన్ 3(ఆంధ్రజ్యోతి) : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గ్రంథపాలకులు ఏ.మోహనలక్ష్మీనరసింహాచార్యులు అన్నారు. స్థానిక గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు నిర్వహిస్తున్న తరగతులు ఉత్సాహంగా సాగుతున్నాయి. ఈ శిబిరంలో భాగంగా మంగళవారం విద్యార్థులకు పచ్చదనం పర్యావరణం అనే అంశంపై డ్రాయింగ్ పోటీలు నిర్వహించినట్లు గ్రంథపాలకులు తెలిపారు. తదనంతరం విద్యార్థులకు యోగాశిక్షణ కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్ వై.రామాంజనేయులు పాదహస్తాసనం, వృక్షాసనం, ధ్యానంపై శిక్షణ ఇచ్చారు. యోగా జీవితంలో భాగంకావాలని సూచించారు. కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్ పి.శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.


జగన్ మాటలు జనం నమ్మే పరిస్థితి లేదు



మాట్లాడుతున్న యువనాయకుడు గౌరీఅమర్నాథ్

చీరాల, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : జగన్‌రెడ్డి మాటలు జనం నమ్మే పరిస్థితి లేదని యువనాయకుడు గౌరీ అమర్నాథ్ అన్నారు. బుధవారం వైసీపీ తలపెట్టిన వెన్నుపోటుదినంపై క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఐదేళ్లలో ప్రజలకు వెన్నుపోటు పొడిచిందేగాక, దానిని మభ్యపెట్టేందుకు కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. ప్రజలు మాత్రం రాష్ట్రానికి పట్టిన పీడ విరగడయ్యిందని భావిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్ధనరావు, టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లారీని ఢీకొని ద్విచక్ర వాహన చోదకుడు మృతి



మృతిచెందిన శ్రీనివాసరావు

పంగులూరు, జూన్ 3(ఆంధ్రజ్యోతి): మండలం లోని 16వ నెంబరు జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు అందించిన సమాచారం మేరకు అద్దంకికి చెందిన గుంటూరు శ్రీనివాసరావు (60) మార్టూరు నుంచి మంగళవారం రాత్రి ద్విచక్ర వాహనంపై అద్దంకికి బయలుదేరాడు. పంగులూరు మండలం జాగర్లమూడి వారిపాలెం ఫ్లైఓవర్‌పై ఒంగోలు వైపు వెళుతున్న లారీ నిలిచి ఉంది. ఈ క్రమంలో ద్విచక్రవాహనం లారీని ఢీకొని ప్రమాదం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ. వినోద్‌బాబు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు. ప్రమాద ఘటనపై ఎస్ఐ వినోద్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏరువాక సాగేదెట్టా..?

• కష్టపడ్డ రైతులకు నష్టాలే మిగులు • శీతలగిడ్డంగులకే పరిమితమైన నిల్వలు • ల్వలు



గిడ్డంగుల్లో నిల్వ ఉన్న శనగలు

ఇంకొల్లు, జూన్ 3,(ఆంధ్రజ్యోతి): మరో ఐదు రోజుల్లో ఏరువాక. అంటే రైతాంగానికి పెద్దపండుగ. ఈ ఏడాది ముందుగానే తొలకరి చినుకులు పలకరించినా, రైతాంగం కాడి భుజానికెత్తుకోలేక కన్నీరు పెడుతున్నారు. నాగలికర్రలను సరిచేయించేందుకు కూడా చేతిలో చిల్లిగవ్వలేక బేలచూపులు చూస్తున్నాడు. గతేడాది పంటే ముంగిళ్లను దాటకపోగా, ఈ ఏడాది సాగుచేసేదెట్టా..? అయోమయ స్థితిలో ఉన్నాడు.

వ్యవసాయ ప్రధానమైన పర్చూరు సబ్‌డివిజన్ పరిధిలో ప్రధానంగా మిర్చి, శనగ, బర్లీ పొగాకు ఈ ఏడాది సాగైంది. నికరంగా దిగుబడులు, ఆదాయం ఉంటుందన్న ఆశతో రైతులు ఈ పంటలను సాగుచేశారు. ఆరుగాలం కష్టించి పంటలనైతే పండిచారు కానీ, అమ్ముకోలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. దీంతో 'విస్తరిలో ఉన్న అన్నం నోటిలోనికి పోని' చందంగా రైతుల పరిస్థితి తయారైంది. ప్రభుత్వ చొరవ తీసుకొని తమ పంట ఉత్పత్తులను కొనుగోలు చేయించక పోతుందా అని రైతులు ఎదురు చూస్తున్నారు.

ఏ పంట ధర చూసినా అంతే...

ఈ ఏడాది ఏ పంట సాగచేసినా రైతు లాభాలు పొందేపరిస్థితి లేకుండా పోయింది. పొగాకు పంటలో నల్లబర్లీ ఈ ఏడాది అధికంగా సాగయ్యింది. వేలకు వేలు వెచ్చించి ఈ ప్రాంతం రైతులు పొగాకును సాగుచేశారు. పొగాకు కంపెనీలు కూడా రైతులను ముందుగా ప్రోత్సహించాయి. తీరా పంట పండిన తర్వాత అసలు కొనేనాథుడే లేకుండా పోయాడు. దీంతో కొంత మంది రైతులు అసలు పొగాకును చెట్టు నుంచి తెంపకుండానే చేలో వదిలేశారు. ఇక ఇప్పటికే ఇంటికి పొగాకు తెచ్చుకున్న రైతులు ఇంటిముందు మండె వేసుకొని ఎప్పుడు అమ్ముడు పోద్దా అని ఎదురు చూస్తున్నారు. గిట్టుబాట ధర కల్పిస్తామని ప్రభుత్వం రైతుల వివరాలు సేకరిస్తున్నా, ఫలితం అంతంతమాత్రంగానే ఉంటోంది. ఇక శనగలు గతేడాది మంచి ధరలను పలికాయి. ప్రధానం తెల్లశనగలు (కాక్-2 రకం) రూ.10 వేల వరకు పలికాయి. ఈ ప్రధానంగా ఇది ఎగుమతి రాకం, దేశీయంగా ఉత్తర భారతదేశంలో ఎక్కువగా వినియోగిస్తారు. అయితే దిగుమతులు దేశీయంగా గిరాకీని తగ్గించాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. దీంతో ప్రస్తుతం క్వింటా ధర రూ.6,400 పలుకుతుండడంతో శీతల గిడ్డంగుల్లోనే శనగలు ఉంచారు. మరో ప్రధాన వాణిజ్య పంట అయిన మిర్చి పరస్థితి అదేవిధంగా ఉంది. నాటురకం రూ.7వేలు నుంచి రూ.10వేల లోపు పలుకుతోంది. తేజ రకం కూడా ప్రస్తుతం కొనేవారు లేకుండా పోయారు. ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలు మిర్చి నాణ్యతను దెబ్బతీస్తున్నాయి.

అప్పులపాలైన రైతాంగం

పండించిన ఏ పంటా అమ్ముడుపోక పోవడంతో రైతాంగం అప్పులపాలై పూర్తి నైరాశ్యంలో ఉంది. బర్లిపొగాకు అమ్ముకోలేక ఒకరిద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు చోటుచేసుకున్నాయి. గిడ్డంగులలో నిల్వ ఉంచి గిట్టుబాటు ధర కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. కనీసం గత ఏడాది కూలీలకు కూలి ఖర్చులు చెల్లించలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి కూలికి వచ్చిన వారికి కూడా కూలి చెల్లించలేక కొంతమంది రైతులు వారికి సర్దిచెప్పుకొని కొద్దిగొప్పో చేతిలోపెట్టి వారిని పంపించి వేశారు. ప్రభుత్వం చొరవ తీసుకొని ఆదుకుంటుందని ఆశాభావంతో రైతులు ఎదరు చూస్తున్నారు.

కౌలుకు ముందురాని రైతులు

గత ఏడాది పొగాకు పంట బాగా పండటంతో పాటు మంచి ధర ఉండడంతో ఎక్కువ మంది రైతులు పొగాకు సాగును దృష్టిలో ఉంచుకొని అధిక కౌలు చెల్లించారు. ఈ ఏడాది ఆ పరిస్థితి కనిపించడం లేదు. కౌలుకు తీసుకొని సాగు చేయాలంటే కౌలురైతులు వెనుకంజ వేస్తున్నారు. రైతుల్లో పొలం సాగుపై ఆసక్తి కనిపించడం లేదు. దీంతో కౌలు ధరలు కూడా నేలచూపులు చూస్తున్నాయి.

ఒక్క కిలో పొగాకు అమ్మలేదు



ఈ ఏడాది పదిహేను ఎకరాల్లో బర్లి పొగాకు సాగు చేశా. ఇప్పటి వరకు ఒక్క కిలో పొగాకు కూడా అమ్మలేదు. కాడగుచ్చిన కూలీలకు ఇంత వరకు పూర్తిగా కూలి ఖర్చులు ఇవ్వలేక పోయా. ప్రతిరోజూ ఆ పొగాకు చూసి బాధపడాల్సిన పరిస్థితి ఉంది. పొగాకు నిల్వ ఉండాలంటే తరచూ మండె తిరగవేయాలి. దానిని తిరగేసుకోవడం ఆదో పెద్ద పనిగా ఉంది.

కాలువ వెంకటేశ్వర్లు, పొగాకు రైతు

మిర్చిలో ఎకరాకు లక్ష నష్టపోయాను



మిర్చి మూడు ఎకరాలు సాగు చేశాను. ఎకరాకు లక్ష నష్టం వచ్చింది. ఈ ఏడాది మిర్చి పంట లో దిగుబడులు లేవు. దీంతో పాటు ధర పతనమైంది. దీంతో మిర్చి సాగు చేసిన రైతులు నష్టాలు చవిచూశారు. పెట్టిన పెట్టుబడులకు వచ్చిన పంటకు సంబంధం లేదు.దీంతో నష్టపోయాను.

చెన్నుపాటి వెంకటేశ్వర్లు,మిర్చిరైతు

శనగలకు ధర లేక నిల్వ ఉంచాం



ఈ ఏడాది 25 ఎకరాలలో తెల్ల శనగ సాగు చేశాను. పంట చేతి కందిన సమయం నుండి ఇప్పటి వరకు సరైన ధర లేదు. గత ఏడాది క్వింటా రూ.10వేలు పలికిన కాక్-2 రకం తెల్ల శనగలు ప్రస్తుతం రూ.6400లను మించి పలకడం లేదు. ఈ ధరలో అమ్మితే నష్టపోవాల్సిందే. చేసేది లేక శీతల గిడ్డంగులలో నిల్వ ఉంచాము. **మాదాల శ్రీనివాసరావు, దుద్దుకూరు**

విజయనగర్ కాలనీ వాసులకు తీరిన దారి సమస్య

శ్మశానికి జాతీయ రహదారి కింద నుంచి టన్నెల్ ఏర్పాటు



టన్నెల్ ఉన్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పిల్లి మాణిక్యరావు

విజయనగర్‌కాలనీ (చీరాల), జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని విజయ నగర్ కాలనీ వాసుల ప్రధాన సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామంలో నుంచి ఇటీవల వాడరేవు - పిడుగురాళ్ల జాతీయ రహదారి నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈక్రమంలో గ్రామానికి సంబంధించిన శ్మశాన వాటిక భూమి సుమారు నాలుగు ఎకరాలు జాతీయ రహదారిలో కలిసింది. ఈ నేపథ్యం లో ఇటీవల గ్రామంలో ఓ వ్యక్తి మరణించిన ప్పటికీ అంత్యక్రియలకు మిగిలిన 4 ఎకరాల భూమిలో అంతిమ సంస్కారాలు నిర్వహించా లన్నా కూడా సుమారు కిలో మీటరు తిరిగి రావాల్సి వచ్చింది. దీంతో గ్రామస్థులు పలుమార్లు అర్జీలు అందించడంతో రంగంలోకి దిగిన లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు సమస్యను స్థానిక శాసన సభ్యులు ఎంఎం కొండయ్యతో పాటు జిల్లా కలెక్టర్‌కు దృష్టికి తీసుకువెళ్లారు. అప్పటికే సుమారు 5 అడుగుల ఎత్తులో నిర్మాణాలు జరిగినప్పటికీ అధికారుల కృషితో ఆసమీపంలో రహదారిని పగలకొట్టి అక్కడ టన్నెల్ ఏర్పాటుకు పనులు ప్రారంభించారు. ఈ క్రమంలో అందుకు సంబంధించిన పనులను మంగళవారం లిడ్ క్యాప్ చైర్మన్, తహసీల్దార్ పరిశీలించారు. అలాగే గ్రామస్థులు అధికారిని ఘనంగా సత్కరించారు. గ్రామస్థులు ఎమ్మెల్యే, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అసంపూర్తిగా ఉన్న గృహాల నిర్మాణాలను పూర్తిచేయాలి

హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరావు



లేఅవుట్ పరిసరాలను పరిశీలిస్తున్న పీడీ వెంకటేశ్వరరావు

మార్టూరు, జూన్3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ హౌసింగ్ పథకం కింద అసంపూర్తిగా ఉన్న గృహాల నిర్మాణాలను త్వరితంగా పూర్తిచేసే విధంగా అందరూ కృషి చేయాలని హౌసింగ్ జిల్లా పీడీ వై.వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మార్టూరులో జగనన్నకాలనీలో అసంపూర్తిగా ఉన్న గృహాల నిర్మాణాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో కలిసి మాట్లాడారు. గత ప్రభుత్వంలో పక్కా ఇళ్లు మంజూరైన వారు ఆర్థిక కారణాలతో ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయకపోవడంతో వారికి ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు. అ.తకు ముందు ఎంపీడీవో కార్యాలయంలో ఇంజనీరింగ్ అసి స్టెంట్లతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో ఆయన వారితో మాట్లాడుతూ మండలంలో 521 మంది లబ్ధిదారులకు బేస్‌మెంట్ స్థాయి లో ఉన్నవారికి 15 వేలు, శ్లాబు స్థాయిలో ఉన్న వారికి 30 వేలు ను ప్రభుత్వం నగదు రూపేణాసాయం అందించందన్నారు. మండలంలో వేగవంతంగా గృహాల నిర్మాణాలను పూర్తిచేయించేసే విధంగా కృషిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఈ ఖాదర్‌వలి, ఏఈ రాహుల్ , వర్క్ ఇన్‌స్పెక్టర్ అవ్వారు హరి ప్రసాద్, తదితర ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

• దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం ఇచ్చిన స్థానికులు

• నాలుగు రోజుల క్రితం జరిగినట్లు పోలీసుల గుర్తింపు

అద్దంకిటౌన్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని శాంతినగర్ సమీపంలో మంగళవారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని శాంతినగర్ సమీపంలోని సరుగు కర్ర తోటలో చెట్టుకు తాడుతో మెడకు బిగించుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామ సమీపంలోని పొలానికి పనులకు వెళ్లిన ప్రజలకు దుర్గంధం రావడంతో గమనించి అక్కడ చెట్టుకు వేలాడుతున్న వ్యక్తిని గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సీఐ సుబ్బరాజు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. నాలుగు రోజుల క్రితం వ్యక్తి ఆత్యహత్య చేసుకుని మృతి చెందినట్లు గుర్తించారు. మృతదేహం గుర్తుపట్టలేని స్థితిలో ఉందని పోలీసులు తెలిపారు. పూర్తి వి వరాలకు అద్దంకి సీఐ 9121102167 నెంబరును, అద్దంకి పోలీస్ స్టేషన్‌నులోనైన సంప్రదించాలని సీఐ సూచించారు.

మోటర్ సైకిల్‌ను ఢీకొన్న కారు

• ఉపాధ్యాయుడికి గాయాలు

అద్దంకి, జూన్ 3(ఆంధ్రజ్యోతి): అద్దంకి పట్టణంలోని రామ్‌నగర్ నుంచి శ్రీనగర్ వెళ్లే సర్వీస్‌లో మంగళవారం రాత్రి కారు, మోటర్ సైకిల్ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఉపాధ్యాయడు రవివర్మకు గాయ్యాలయ్యాయి. అద్దంకి పట్టణంలోని నాగులపాడు రోడ్డులో నివాసం ఉండే రవివర్మ శ్రీనగర్ వైపు నుండి రామ్‌నగర్‌కు సర్వీస్ రోడ్డులో వెళ్తాండగా ఎదురుగా వచ్చిన కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రవివర్మను అద్దంకిలోని వైద్యశాలకు తరలించి, అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు తరలించారు.

నేడు పలుగ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

అద్దంకిటౌన్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): అద్దంకి డివిజన్ పరిధిలోని పలు గ్రామాలల్లో బుధవారం ఫీడర్ల మరమ్మతులలో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు డీఈఏ ఎం.దామోదరం మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అద్దంకి పట్టణంలోని భవానిసెంటర్, మున్సిపల్ ఆఫీస్ రోడ్డు, బస్టాండ్ ఏరియా, బంగ్లారోడ్డు, కాకానిపాలెం ప్రాంతాల్లో విద్యుత్‌సరఫరా నిలిపివేస్తామన్నారు. మండలంలోని కుంకుబాబు 33 కేవీ ఫీడర్‌కు, కొరిశపాడు మండలంలోని సోమవరప్పాడు, జే. పంగులూరు మండలంలోని పంగులూరు పట్టణం, చుట్టుపక్కల పరిశ్రమలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పంగులూరు: మండల కేంద్రమైన పంగులూరులో మంగళవారం ఉదయం మూడు గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ ఏఈ అనిల్‌కుమార్ తెలిపారు. విద్యుత్ మరమ్మతు పనులలో భాగంగా సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

విజయాంకురార్పణకు ఏడాది

ఎమ్మెల్యే కొండయ్య సుపరిపానకు ఏడాది పూర్తి



ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే కొండయ్య (ఫైల్)

చీరాల, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదలై నేటికి ఏడాదైంది. చీరాల నియోజకవర్గంలో అప్పట్లో ఒకవైపు సీనియర్ నాయకులు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి ఆశీస్సులతో వైసీపీ నుంచి ఆయన కుమారుడు వెంకటేష్, కాంగ్రెస్ నుంచి రేసులో ఆమంచి కృష్ణమోహన్, టీడీపీ నుంచి మద్దులూరి మాలకొండయ్య పోటీలో నిలిచారు. అయితే అంతకుముందు పరిస్థితులు కారణంగా 2019లోనే వైసీపీ నుంచి చీరాల్లో పోటీచేసిన ఆమంచి బలరాం చేతిలో ఓటమి చవిచూశారు. టీడీపీ నుండి ఆమంచిపై పోటీ చేసి గెలుపొందిన అనంతరం బలరామకృష్ణమూర్తి రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీలోనికి వెళ్లారు. అయితే ఆక్రమంలో చీరాల నియోజకవర్గంలో టీడీపీ దాదాపుగా పూర్తిస్థాయిలో స్తబ్దుగా ఉంది. దీంతో టీడీపీ అధిష్ఠానం చక్కనైన ప్రణాళికతో చీరాల ఇన్‌చార్జ్‌గా ఎంఎం కొండయ్యను రంగంలోకి దింపింది.

ఆదిలోనే ఆటంకం

ఆసమయంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించేందుకే కొండయ్య నానా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. అంతేకాకుండా పట్టణంలో కనీసం బ్యానర్ కట్టాలన్నా యుద్ధమే చేయాల్సి వచ్చేది. అవకాశం ఉన్న మేరకు కొద్దిమంది తోనే పార్టీ కార్యక్రమాలు చేసుకుంటూ కొండయ్య అందరిలోకి వెళ్లాడు. సమస్యలు తెలుసుకుని అండగా నిలిచారు. అన్ని సామాజిక వర్గాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపును ఏర్పాటు చేసుకుని పార్టీ బలోపేతానికి బాటలు వేసి విజయాన్ని రుచిచూశారు.

తెనాలిలో దళిత యువకులపై దాడి చేసిన పోలీసులను అరెస్టు చేయాలి

అద్దంకిటౌన్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): తెనాలి ఘటనలో దళిత యువకులపై దాష్టికం చేసిన పోలీసులను ఎస్సీ, ఎస్టీ ప్రకారం అరెస్టు చేయాలని దళిత నాయకులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. మంగళవారం బంగ్లారోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెనాలి దళిత యువకులపై ఖాకీ దమనకాండపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెనాలి ఘటనపై హోంమంత్రి అనిత వ్యాఖ్యలు చట్ట విరుద్ధం అని అన్నారు. సీఐలు రాములునాయక్, రమేష్‌బాబును అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య, నియోజవకర్గ అధ్యక్షుడు అంకం కిరణ్‌కుమార్, కాకుమాను రవి, యానాది సేవా సమితి నాయకులు పోలా జీవరత్నం, ఆదినారాయణ, ఎంఆర్‌పీఎస్ నాయకులు యోహాన్, అంబేద్కర్ పోరాట వేదిక కన్వీనర్ శ్రీనివాసరావు, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి ఆపరేషన్‌కు రోగుల తరలింపు



శంకర్ కంటి వైద్యశాలకు రోగులను తరలిస్తున్న రోటరీ ప్రతినిధులు

పంగులూరు, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు వారి ఆధ్వర్యంలో శుక్లముల శస్త్రచికిత్స కోసం 40 మందిని శంకర్ కంటి వైద్యశాలకు తరలించారు. గత శనివారం పంగులూరులోని రోటరీ ప్రాంగణంలో నిర్వహించిన కంటి వైద్యశిబిరంలో 140 మందికి కంటి శస్త్రచికిత్సలు అవసరం అని గుర్తించారు. వీరిలో ఆదివారం రెండు బస్సులలో కొందరిని తరలించి శస్త్రచికిత్సలు చేయించారు. మిగిలిన 40 మందిని మంగళవారం శంకర్ కంటి వైద్యశాలకు చెందిన ప్రత్యేక వాహనంలో తరలించినట్లు రోటరీ ఐ కేర్ రీజనల్ మేనేజర్ వీరరాఘవయ్య తెలిపారు. ఎలాంటి ఖర్చు లేకుండా ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు షేక్ కాలేషావలి, మాజీ అధ్యక్షులు కరణం హనుమంతరావు, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

మేలైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలి



సూచనలిస్తున్న సుబ్బారెడ్డి

పంగులూరు, జూన్ 3 (ఆంధ్ర జ్యోతి):అల్పపీడన ప్రభావం, రుతుపవనాల ప్రవేశంతో వర్షాలు అనుకూలిస్తున్న తరుణంలో ఖరీఫ్ సాగుకు సమాయత్తమయ్యే రైతులు నాణ్యమైన, మేలైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలని ఏవో సుబ్బారెడ్డి సూచించారు. మండలంలోని రామకూరు, బైట మంజులూరు గ్రామాలలో మంగళవారం ఖరీఫ్ పంటసాగుపై రైతాంగానికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో బిల్లులు భద్రపరచుకోవాలన్నారు. రైతులు పచ్చిరొట్ట విత్తనాలు 50 శాతం రాయితీపై జీలుగ, జనుము విత్తనాలు రైతుసేవాకేంద్రంలో పేరును రిజిస్ట్రేసన్ చేయించుకొని పొందవచ్చన్నారు. ఖరీఫ్ సాగుకు సాగర్ నీటిని విడుదల చేసిన వెంటనే వరి విత్తనాలతో నారుమళ్లు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు పృద్వీసాయి, రైతులు పాల్గొన్నారు.

నిర్ణీత సమయంలో రేషన్ పంపిణీ చేయాలి

• తహసీల్దార్ సింగారావు



వీఆర్‌వోలు, డీలర్లకు సూచనలిస్తున్న తహసీల్దార్ సింగారావు

పంగులూరు, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): ప్రతి నెల ఒకటవ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్ణీత సమయాలలో కార్డుదారులకు రేషన్ పంపిణీ చేయాలని తహసీల్దార్ సింగారావు అన్నారు. పంగులూరు రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం వీఆర్‌వోలు డీలర్లు, కార్యాలయ సిబ్బందితో రేషన్ పంపిణీపై సమావేశం నిర్వహించారు. దివ్యాంగులు, 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ అందజేయాలన్నారు. ఈ సమాచారాన్ని కార్డుదారులందరికీ తెలియచేయాలని కోరారు. కార్డుదారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడిన తగుచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఆర్ఐ శ్వేత, డీటీ. అర్జున్, సీనియర్ సహాయకులు శ్రీనివాసరావు, వీఆర్‌వోలు డీలర్లు పాల్గొన్నారు.